కాలాన్ని వృథాగా
గడుపుకుంటూ పోతే
గతం అవుతుంది
గెలుచుకుంటూ పోతే
చరిత్ర అవుతుంది

DD9 వార్త
తెలుగు దినపత్రిక


# నిజామాబాద్‌లో భారీ సైబర్ నెట్‌వర్క్ గుట్టురట్టు



05

సంపుటి : 02 సంచిక : 229 హైదరాబాద్, ఏప్రిల్, గురువారం 09, 2026 పేజీలు : 06 వెల : 3.00

## ఉగ్ర సంబంధాల ఆరోపణలు.. ప్రభుత్వ ఉద్యోగులపై చర్యలు

జమ్ము కశ్మీర్‌లో
ఇద్దరు ఉద్యోగుల తొలగింపు
రాజ్యాంగ నిబంధనల
ప్రకారం ఉద్యోగాల రద్దు
వెలుగులోకి ఫర్వత్
అలీ ఖండేపై పాత కేసులు
హవాలా నెట్‌వర్క్‌తో
సంబంధాల ఆరోపణలు
బెయిల్‌పై బయటికి
వచ్చాక కూడా కార్యకలాపాలు
మహమ్మద్ షఫీ దార్‌పై
తీవ్రమైన ఆరోపణలు
ఉగ్రవాదులకు సహకారం..
ఆయుధాల స్వాధీనం
'జీరో టాలరెన్స్'
విధానంలో భాగంగా చర్యలు

02




# మంత్రులు నోరు తెరువరేం?

### ప్రతిపక్ష దాడులకు అధికారపక్షం స్పందన ఎక్కడ?

రాష్ట్రంలో రాజకీయ వేడి పెరుగుతోంది
సమ్మర్ సెగలతో పాటు పొలిటికల్ హీట్
ప్రధాన ప్రతిపక్షం వరుస దాడులు
ఒక్కో మంత్రిని టార్గెట్ చేస్తూ దాడులు
ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉంది?
ఎవరి మీద ఆరోపణ వస్తే వాళ్లే స్పందించాలా?
క్యాబినెట్ కలిసికట్టుగా పని చేయడంలేదా?
ప్రభుత్వం మాది అన్న భావన తగ్గిందా?
ప్రతిపక్ష దాడులను తేల్గిగ్గా తీసుకుంటున్నారా?
అవసరమైతేనే స్పందిస్తామన్న ధోరణా?



హైదరాబాద్, (డిడి9 వార్త): పొలిటికల్ పిడుగులు పడుతున్నా.. పెదవి విప్పరు. ఆరోపణల ఉరుములు ఉరుముతున్నా.. అణు మాత్రం కూడా స్పందించరు. అసలు అనేది నన్ను కాదుకదా... అన్న ధోరణి పెరిగిపోతోంది. తెలంగాణ మంత్రులంతా ఈ ప్రభుత్వం మాది అని ఓన్ చేసుకోవడం లేదా? అందుకే ప్రతిపక్షం అనేది నన్నుకాదుకదా.... నా దాకా వచ్చినప్పుడు చూసుకుందాంలే అని అనుకుంటున్నారా? ప్రతిపక్షానికి కౌంటర్స్

...మిగతా 2లో

# ఖర్చు కాదు.. అభివృద్ధిలో భాగస్వామ్యం

కార్పొరేట్ కంపెనీల
ప్రతినిధులతో సమావేశం
CSR ను ఖర్చుగా
కాకుండా బాధ్యతగా చూడాలి
CSR నిధుల్లో
ఎక్కువ భాగం స్థానిక ప్రాంతాలకే..
గ్రామీణ మరియు పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యం
ప్రభుత్వ-కార్పొరేట్ భాగస్వామ్యం అవసరం
ప్రాధాన్య రంగాలను మీరే ఎంచుకోండి...
అవసరమైన సహకారం మేం అందిస్తాం...

కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

హైదరాబాద్, (డిడి9 వార్త): సమాజాభివృద్ధికి చేసేది ఖర్చుగా కాకుండా భాగస్వామ్యంగా చూడాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. సీఎస్ఆర్ నిధులకు సంబంధించి వివిధ కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కంపెనీలు సీఎస్ఆర్‌కు చేస్తున్న వ్యయం వందకు వంద శాతం సత్ఫలితాలు ఇచ్చేలా ఉండాలన్నారు. తమ ప్రభుత్వం విద్యా, వైద్యం, జల వనరుల సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తుందని తెలియజేశారు. కంపెనీలు వీటితో పాటు తమకు ఇష్టమైన ఏ రంగాన్నైనా

...మిగతా 2లో



# కవిత ప్లాన్ వర్కౌట్ అయ్యేనా?

కవిత కొత్త పార్టీపై ఉత్కంఠ
తెలంగాణ రాజకీయాల్లో కొత్త ట్విస్ట్
తెలంగాణ రాజకీయాల్లో మళ్లీ 'టీఆర్ఎస్'
పార్టీ పేరు పై రాష్ట్రవ్యాప్తంగా చర్చ
రాష్ట్ర రాజకీయాలు రోజురోజుకీ ఆసక్తికరం
ఈ నెల 25న అధికారిక ప్రకటన
మాజీ సీఎం కూతురు
కల్వకుంట్ల కవిత కీలక నిర్ణయం



హైదరాబాద్, (డిడి9 వార్త): తెలంగాణ రాజకీయాలు ఆసక్తిని రేపుతున్నాయి. రాబోయే శాసనసభ ఎన్నికల కోసం ప్రధాన పార్టీలు ఇప్పటి నుంచే కార్యాచరణను సిద్ధం చేసుకుంటున్నాయి. దశలవారీగా ప్రజల వద్దకు వెళ్తూ తమ ఆలోచను ప్రజలకు వివరించేలా ప్రణాళికలు వేసుకుంటున్నాయి. ఈ క్రమంలో మాజీ సీఎం కేసీఆర్ కూతురు, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ అంశం

...మిగతా 2లో

# వాటా దక్కలేదనే అసత్య ఆరోపణలు..

## నాదర్‌గుల్ భూములపై హరీష్ రావు దుష్ప్రచారం

మాజీ మంత్రిపై మంత్రి పొంగులేటి తీవ్ర విమర్శలు
నాదర్‌గుల్ భూములపై ఆరోపణలు, ప్రత్యుత్తరాలు
గత ప్రభుత్వ నిర్ణయాలపై ప్రస్తుత మంత్రుల ప్రశ్నలు
కేరళ పర్యటన సమయంలో రాజకీయ ఆరోపణలు
సుప్రీంకోర్టు కేసు నేపథ్యంపై వివరణ
కుటుంబ సభ్యుల పేర్లపై వచ్చిన ఆరోపణలకు సవాలు
వట్టినాగులపల్లి భూముల వివాదంపై స్పందన
వేల కోట్ల అవినీతి ఆరోపణలపై ప్రతివాదం
బీఆర్ఎస్ వైఖరిపై కాంగ్రెస్ నేతల విమర్శలు




హైదరాబాద్, (డిడి9 వార్త): నాదర్‌గుల్ భూముల వివాదం రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి చర్చకు దారితీసింది. ఈ అంశంపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్ష నాయకుడు హరీశ్‌రావు అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ, నిజాలు బయటపెడతామని స్పష్టం చేశారు. రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఇతర మంత్రులతో కలిసి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నాదర్‌గుల్‌లోని వివాదాస్పద భూముల రిజిస్ట్రేషన్ వ్యవహారం పూర్తిగా గత ప్రభుత్వ కాలంలోనే

...మిగతా 2లో

# మిడ్ వైఫరీ శిక్షణకు శ్రీకారం

సహజ ప్రసవాల పెంపుపై ప్రభుత్వ దృష్టి
ప్రభుత్వ నర్సింగ్ కాలేజీల్లో కొత్త కోర్సులు
సిజేరియన్ తగ్గింపు,
సహజ ప్రసవాల ప్రోత్సాహం
గర్భిణీలకు సమగ్ర వైద్య సేవలు
ఉచిత పరీక్షలు, పోషకాహారంపై దృష్టి
హైరిస్క్ గర్భిణుల ప్రత్యేక పర్యవేక్షణ
మహిళలకు ఉచిత వైద్య పరీక్షల విస్తరణ
నర్సింగ్ సిబ్బంది నియామకాల వేగవంతం
ఆరోగ్య రంగంలో మౌలిక వసతుల బలోపేతం

హైదరాబాద్, (డిడి9 వార్త): రాష్ట్రంలో మాతృ ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ప్రభుత్వ నర్సింగ్ కాలేజీల్లో త్వరలోనే మిడ్‌వైఫరీ శిక్షణను ప్రారంభించనున్నట్లు వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రకటించారు. సహజ ప్రసవాలను ప్రోత్సహించడం, అవసరం లేని సిజేరియన్ ఆపరేషన్లను తగ్గించడం ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.బోయగూడలోని మిడ్‌వైఫరీ శిక్షణ కేంద్రంలో నిర్వహించిన

...మిగతా 3లో



# వేసవిలో నీటి కొరత లేకుండా చర్యలు

మిషన్ భగీరథపై మంత్రి సీతక్క ఆదేశాలు
వేసవి నెలలు కీలకమని హెచ్చరిక
తాగునీటి సరఫరాపై ప్రత్యేక సమీక్ష
రిజర్వాయర్లలో సరిపడా నీటి నిల్వలు
లీకేజీలు, లోపాలపై వెంటనే చర్యలు
టోల్‌ఫ్రీ ఫిర్యాదుల పరిష్కారంపై దృష్టి
ఉపాధి హామీ పథకంపై కీలక చర్చ
పెసా చట్ట అమలుపై ప్రత్యేక దృష్టి
గ్రామ స్థాయిలో అవగాహన పెంపు చర్యలు



హైదరాబాద్, (డిడి9 వార్త): రాష్ట్రంలో వేసవి కాలం దృష్ట్యా తాగునీటి సరఫరా నిరంతరంగా ఉండేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. రాబోయే రెండు నుంచి మూడు నెలలు అత్యంత కీలకమని, ఈ సమయంలో ఎక్కడా నీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. ప్రజలు నీటిని వృథా చేయకుండా అవసరానికి తగ్గట్టుగా వినియోగించేలా విస్తృత స్థాయిలో

...మిగతా 3లో

# కాల్పుల విరమణను స్వాగతించిన భారత్

పశ్చిమాసియాలో
శాంతి దిశగా కీలక అడుగు
రెండు వారాల కాల్పుల
విరమణపై భారత్ ఆశాభావం
యుద్ధం వల్ల
ప్రజలపై తీవ్రమైన ప్రభావం
ఇంధన సరఫరా, వాణిజ్య
వ్యవస్థల్లో అంతరాయం
చర్చలే శాశ్వత
పరిష్కారమన్న కేంద్ర ప్రభుత్వం
హర్మూజ్ జలసంధి ప్రాముఖ్యతపై
విదేశాంగ శాఖ వ్యాఖ్య
అమెరికా–ఇరాన్ తాత్కాలిక
ఒప్పందం వెనుక పరిణామాలు
ఇరాన్‌లో భారతీయులకు
అత్యవసర హెచ్చరిక



హైదరాబాద్, (డిడి9 వార్త): అమెరికా, ఇరాన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితుల్లో కీలక పరిణామంగా రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఈ నిర్ణయాన్ని భారత్ సానుకూలంగా స్వాగతించింది. పశ్చిమాసియా ప్రాంతంలో నెలకొన్న అస్థిర పరిస్థితులు కొంతవరకు తగ్గుముఖం పడతాయని ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ ఒక అధికారిక ప్రకటన విడుదల చేసింది. రెండు వారాల పాటు జరిగే ఈ విరమణ కేవలం తాత్కాలిక ఉపశమనం మాత్రమే కాకుండా, భవిష్యత్తులో

...మిగతా 3లో

# ఖర్చు కాదు.. అభివృద్ధిలో భాగస్వామ్యం

మొదటిపేజీ తరువాయి

ఎంచుకొని సీఎస్ఆర్ నిధులు వినియోగించాలని సూచించారు. ప్రభుత్వంతో పాటు కంపెనీలు కలిపి చేసే వ్యయంతో తెలంగాణ విద్యార్థులను ప్రపంచ స్థాయి నైపుణ్యం ఉన్న వారిగా తీర్చిదిద్ది భవిష్యత్ అవకాశాలను వారు అందిపుచ్చుకునేలా తయారు చేయగలమని సీఎం అన్నారు. విద్యపై పెట్టే వ్యయాన్ని తాము భవిష్యత్ తరాలపై పెట్టే పెట్టుబడిగా భావిస్తున్నామని సీఎం తెలిపారు. రాష్ట్రంలోని విద్యార్థుల సంఖ్యలో హైదరాబాద్ నగరంలోనే 44 శాతం ఉన్నారని.. వారికి నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందన్నారు. కంపెనీలు స్థానికంగా ఉన్న అన్ని మౌలిక వసతులను వినియోగించుకుంటున్నందున తమ సీఎస్ఆర్ నిధుల్లో ఎక్కువ మొత్తాన్ని అదే ప్రాంత అభివృద్ధికి కేటాయించాలన్నారు.

సీఎస్ఆర్ నిధుల వినియోగంలో ఇప్పటి వరకు సరైన విధానం లేనందున తాము ఒక ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని ఇందుకు నియమించామని సీఎం తెలిపారు. కంపెనీల ప్రతినిధులు ఆయనతో సమన్వయం చేసుకొని తమకు ఆసక్తి ఉన్న విద్యా, వైద్యం, జల వనరులు, నైపుణ్య శిక్షణ, వారసత్వ కట్టడాల పరిరక్షణ, అడవుల సంరక్షణ ఇలా దేనికైనా సీఎస్ఆర్ నిధులు వినియోగించవచ్చని సీఎం తెలిపారు. ఇప్పటికే రహేజా గ్రూప్ రూ.50 కోట్లు, రాంకీ గ్రూప్ రూ.50 కోట్లు, యశోద ఫౌండేషన్ రూ.10 కోట్లు విద్యాభివృద్ధికి కేటాయించేందుకు ముందుకు వచ్చాయని.. వారికి సీఎం అభినందనలు తెలిపారు. కంపెనీల ప్రతినిధులు స్పందిస్తూ సీఎస్ఆర్ నిధుల విషయంలో ఇప్పటి వరకు ఇలా ఎవరూ తమను సంప్రదించలేదని తెలిపారు. ఈ విషయంలో చొరవ తీసుకున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు తెలిపారు. పాఠశాల విద్యా, ఆసుపత్రులు, వారసత్వ కట్టడాల పరిరక్షణకు వారు ఆసక్తి చూపారు.. సమావేశంలో రహేజా ఫౌండేషన్ నుంచి శ్రావణ్ కుమార్, రాంకీ ఫౌండేషన్ నుంచి దాక్షయణి ఆళ్ల, యశోద ఆసుపత్రి నుంచి డాక్టర్ గోరుకంటి సురేందర్ రావు, గోరుకంటి ఫల్గుణ్ రావు, మేఘా నుంచి సుధా రెడ్డి, అపోలో ఆసుపత్రి నుంచి అపర్ణా రెడ్డి, కామినేని భాస్కర్ రెడ్డి, ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నుంచి శేఖర్ రెడ్డి, NAADAM ఫౌండేషన్ నుంచి పగిడిపాటి దేవయ్య, రుద్రమదేవి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, విద్యా శాఖ ప్రత్యేక కార్యదర్శి వెంకటేష్ ధోత్రే, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.



# మంత్రులు నోరు తెరువరేం?

మొదటిపేజీ తరువాయి

వేయమని మంత్రులకు ముల్లుగర్రలు పెట్టి పొడిచి చెప్పాలా? తెలంగాణ కేబినెట్‌లో అసలేం జరుగుతోంది?

సమ్మర్ సెగలతో పాటే తెలంగాణలో రాజకీయ వేడి కూడా పెరిగిపోతోంది. గడిచిన వారం రోజులుగా ప్రధాన ప్రతిపక్షం రాష్ట్ర మంత్రులను గట్టిగా టార్గెట్ చేస్తోంది. ఒక రోజు భూములని, ఇంకో రోజు ప్రాజెక్టులను ముందు పెట్టి పొలిటికల్ హీట్ పెంచుతోంది. కానీ, గవర్నమెంట్ వైపు నుంచి వాటిని సరైన కౌంటర్స్ ఉండటం లేదు. ఇదంతా చూస్తున్న చాలా మందికి కొన్ని కొత్త డౌట్స్ వస్తున్నాయట. ప్రజల్లో ప్రభుత్వాన్ని పలచన చేసే ప్రయత్నం జరుగుతున్నా.. అధికారపక్షం ఎందుకు మౌనంగా ఉంది?, ఎవర్ని విమర్శిస్తే వాళ్లే సమాధానం చెప్పుకోవాలా..? లాంటి సవాలక్ష సందేహాలు వస్తున్నాయి. ప్రస్తుతం ఒక మంత్రిని ప్రతిపక్షం టార్గెట్ చేస్తే.. క్యాబినెట్లో ఉన్న మిగిలిన మంత్రులు ఎవరూ స్పందించే పరిస్థితి లేదు. అందుకే అనుమానాలు పెరుగుతున్నాయి. గడిచిన వారం రోజులుగా ఒకరిద్దరు మంత్రులే లక్ష్యంగా ప్రతిపక్షం పావులు కదుపుతోంది.

కానీ అధికార పక్ష నుంచి దీటుగా సమాధానం రావడం లేదు. ప్రతిపక్షం చేసే ఆరోపణలు వాస్తవమా, అవాస్తవమా అన్న సంగతి పక్కన పెడితే.. కనీసం దాని మీద ఇట్నుంచి రియాక్ట్ అయితేనే కదా.. ప్రజలకు వాస్తవాలు తెలిసేది అన్న చర్చ కాంగ్రెస్‌లో మొదలైంది. పార్టీ నేతలు ఒకరిద్దరు స్పందిస్తున్నా.. అది ప్రతిపక్ష నాయకుల స్థాయికి తగ్గట్టు లేకపోవడంతో అధికార పక్షం చెప్పే వాదన ప్రాచుర్యంలోకి రావడం లేదన్న అభిప్రాయం బలంగా ఉంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల నుంచి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డితో పాటు సీఎం రేవంత్ రెడ్డి టార్గెట్‌గా ప్రతిపక్షం పావులు కదుపుతోంది.

ఈ ముగ్గురు నేతలు పూర్తిగా కేరళ ఎన్నికల ప్రచారం లో బిజీగా ఉన్నారు. అయినాసరే.. ప్రతిపక్ష ఆరోపణల మీద మిగిలిన మంత్రులు స్పందించే పరిస్థితి లేకుండా పోయింది. చేతులు కాలాక.. ఆకులు పట్టుకున్న చందంగా ప్రతిపక్షం వారం రోజుల నుంచి ప్రభుత్వంపై నిందలు మోపుతుంటే.. మళ్లీ అదే మంత్రులు వచ్చి చెప్పుకునేదాకా ఇక్కడ రియాక్షన్ లేదు. సాధారణంగా క్యాబినెట్లో ఒక మంత్రిని టార్గెట్ చేస్తున్నారంటే అది పూర్తిగా ప్రభుత్వంపై యుద్ధం చేయడం లాంటిదే. కానీ ఆ విషయం నాదాక రాదులే అని చాలామంది మినిస్టర్స్ అనుకుంటున్నట్టు తెలుస్తోంది.

గతంలో ప్రభుత్వంపై ఏ చిన్న ఆరోపణ వచ్చినా.. క్యాబినెట్ నుంచి పొన్నం ప్రభాకర్. కొండా సురేఖ, సీతక్క లాంటి వాళ్ళు ముందుకు వచ్చి మాట్లాడే వాళ్ళు. కానీ... కొన్ని సందర్భాల్లో ఆయా మంత్రులకు అండగా నిలబడలేదన్న కారణంతో మాట్లాడే వాళ్లు కూడా తగ్గించేశారన్న అభిప్రాయం ఉంది. దీంతో...ఇప్పటికైనా ప్రభుత్వం మీద గాని, పార్టీ మీద గాని ఆరోపణలు వస్తే వెంటనే స్పందించేందుకు పార్టీ సీనియర్ నేతలను రంగంలోకి దించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అంటున్నాయి కాంగ్రెస్ వర్గాలు. మంత్రులు గాంధీభవన్ కి వచ్చి మీడియా సమావేశాలు పెట్టడమే మర్చిపోయారు.

ఇటీవల జూపల్లి మాత్రం కృష్ణా జలాల వివాదంపై మాట్లాడేందుకు వచ్చారు. మిగిలిన వాళ్ళు గాంధీభవన్ ని వదిలేసి చాలా రోజులైనట్టు కనపడుతోంది. పిసిసి చీఫ్ మహేష్ గౌడ్ అయినా జోక్యం చేసుకుని మంత్రులకు దిశా నిర్దేశం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నాయి పార్టీ వర్గాలు. పార్టీలోని సీనియర్ నేతలను ఇప్పటికైనా రంగంలోకి దించాలని అంటున్నారు. కేవలం ప్రతిపక్షం ఆరోపించిందనే కాకుండా.. ప్రభుత్వం ఏం చేస్తోందో చెప్పుకోవడానికి కూడా గాంధీభవన్ లో మంత్రులు మీడియా సమావేశాలు పెడితే తప్పేంటన్న ప్రశ్నలు వస్తున్నాయి.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు గడిచింది. ఇప్పటికైనా మంత్రులు, పార్టీ నాయకత్వం మరింత దూకుడు పెంచాల్సిన అవసరం ఉందని అంటున్నారు ద్వితీయ శ్రేణి నాయకులు. అటు Pcc చీఫ్ మహేష్ గౌడ్ కూడా జిల్లా పర్యటనలు శ్రీకారం చుట్టారు. ఐతే మంత్రులు... సీనియర్ నేతలు అలెర్ట్ అవ్వాల్సిన అవసరం చాలా ఉందన్నది హస్తం నేతల మాట. ప్రభుత్వం మీద జరిగే దాడిని ఖండించడానికి MLc అద్దంకి దయాకర్, వెంకట్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎంపీ చామల కిరణ్ లాంటి వాళ్ళు తప్ప మిగతా వాళ్ళు తమకు సంబంధం లేదన్నట్టు ఉంటున్నారన్నది కాంగ్రెస్ వాయిస్.




# వాటా దక్కలేదనే అసత్య ఆరోపణలు..

మొదటిపేజీ తరువాయి

జరిగిందని పేర్కొన్నారు. 2014లోనే ఆ భూములను మూడు సంస్థలకు అప్పటి ప్రభుత్వం రిజిస్టర్ చేసిందని, 2016లో వాటి మ్యుటేషన్ కూడా అదే ప్రభుత్వ హయాంలో జరిగిందని గుర్తు చేశారు. అలాంటి పరిస్థితుల్లో ప్రస్తుత ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం తగదని అన్నారు. గతంలో తీసుకున్న నిర్ణయాలకు ఇప్పుడు బాధ్యత మోపడం రాజకీయంగా తప్పు అని విమర్శించారు.

కాంగ్రెస్ పార్టీ నాయకులు కేరళలో ఎన్నికల ప్రచారంలో ఉన్న సమయంలోనే ఈ వివాదాన్ని తెరపైకి తీసుకువచ్చారని మంత్రి పేర్కొన్నారు. తమ గైర్హాజరీని అవకాశంగా తీసుకుని ప్రతిపక్షం అసత్య ప్రచారం ప్రారంభించిందని అన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు.సుప్రీంకోర్టులో నడుస్తున్న కేసుపై కూడా మంత్రి వివరణ ఇచ్చారు. భూములు పొందిన సంస్థలు 2022లోనే న్యాయస్థానాన్ని ఆశ్రయించాయని తెలిపారు. అయితే ఆ సమయంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం కోర్టులో సరైన సమాధానం ఇవ్వలేదని విమర్శించారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఆ భూములు ప్రభుత్వానికి చెందినవని స్పష్టంగా కోర్టుకు తెలిపామని అన్నారు. ఈ విషయంలో నిజాలను వక్రీకరించి ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.

హరీశ్‌రావు వ్యక్తిగతంగా ఈ అంశాన్ని రాజకీయంగా ఉపయోగించుకుంటున్నారని పొంగులేటి అన్నారు. నాదర్‌గుల్ భూముల్లో తనకు వాటా రాలేదనే కారణంతోనే ఇప్పుడు ఈ అంశాన్ని ప్రస్తావిస్తున్నారని విమర్శించారు. ప్రొహిబిటెడ్ భూముల విషయంలో ప్రస్తుత ప్రభుత్వం ఎలాంటి మార్పులు చేయలేదని స్పష్టం చేశారు.తన కుటుంబ సభ్యుల పేర్లను ఈ వివాదంలో లాగడం పూర్తిగా తప్పు అని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. తన కుటుంబానికి ఈ భూములతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఆరోపణలు చేస్తున్న వారు తమ వాదనలను నిరూపించాలని సవాలు విసిరారు. తన కుటుంబ సభ్యులు సంబంధం ఉన్నట్లు ఒక ఆధారం చూపితే తాను సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు.



# ఉగ్ర సంబంధాల ఆరోపణలు..
# ప్రభుత్వ ఉద్యోగులపై చర్యలు

- **జమ్ము కశ్మీర్‌లో ఇద్దరు ఉద్యోగుల తొలగింపు**
- **రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఉద్యోగాల రద్దు**
- **వెలుగులోకి ఫర్హాత్ అలీ ఖండేపై పాత కేసులు**
- **హవాలా నెట్‌వర్క్‌తో సంబంధాల ఆరోపణలు**
- **బెయిల్‌పై బయటికి వచ్చాక కూడా కార్యకలాపాలు**
- **మహమ్మద్ షఫీ దార్‌పై తీవ్రమైన ఆరోపణలు**
- **ఉగ్రవాదులకు సహకారం.. ఆయుధాల స్వాధీనం**
- **'జీరో టాలరెన్స్' విధానంలో భాగంగా చర్యలు**

**నేషనల్‌బ్యూరో, (డిడి9 వార్త):**

జమ్ము కశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలో ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలపై ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులను విధుల నుంచి తొలగించడం మరో కీలక పరిణామంగా మారింది. లెఫ్టినెంట్ గవర్నర్ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ప్రభుత్వ వ్యవస్థలో ఉగ్రవాదానికి ఎలాంటి స్థానం ఉండకూడదనే లక్ష్యంతో ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఈ ఇద్దరు ఉద్యోగులను రాజ్యాంగంలోని ఆర్టికల్ 311(2)(సి) ప్రకారం తొలగించారు. ఈ నిబంధన ప్రకారం దేశ భద్రతకు ముప్పుగా భావించిన సందర్భాల్లో, పూర్తి స్థాయి విచారణ లేకుండానే ప్రభుత్వ ఉద్యోగులను తొలగించే అధికారాన్ని ప్రభుత్వం వినియోగించవచ్చు. అదే విధంగా ఈ కేసులో కూడా అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

తొలగించబడిన ఉద్యోగుల్లో ఒకరైన ఫర్హాత్ అలీ ఖండే రాంబన్ జిల్లాలోని విద్యాశాఖలో క్లాస్IV ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. అతడు హిజ్బుల్ ముజాహిదీన్ అనే ఉగ్రవాద సంస్థతో అనుబంధం కలిగి ఉన్నట్లు దర్యాప్తులో బయటపడింది. అధికారుల సమాచారం ప్రకారం, అతడు తన ప్రభుత్వ ఉద్యోగాన్ని ఒక రక్షణ కవచంలా ఉపయోగించుకుని ఉగ్రవాద కార్యకలాపాలకు మద్దతు అందిస్తున్నాడు. ముఖ్యంగా ఆ ప్రాంతంలో ఉగ్రవాద నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడంలో అతడు కీలక పాత్ర పోషించినట్లు ఆరోపణలు ఉన్నాయి.ఫర్హాత్ అలీ ఖండే పేరు మొదటిసారిగా 2011లో వెలుగులోకి వచ్చింది. హవాలా మార్గాల ద్వారా ఉగ్రవాదుల కుటుంబాలకు నిధులు పంపిణీ చేస్తున్న వ్యవహారంపై దర్యాప్తు జరుగుతున్న సమయంలో అతడి సంబంధాలు బయటపడ్డాయి. అదే ఏడాది భద్రతా సంస్థలు అతడిని అరెస్టు చేశాయి. అయితే కొద్ది నెలలకే అతడు బెయిల్‌పై విడుదలయ్యాడు. విడుదలైన తర్వాత కూడా తన కార్యకలాపాలను ఆపకుండా కొనసాగించాడని అధికార వర్గాలు వెల్లడించాయి.దర్యాప్తు సంస్థల ప్రకారం, ఫర్హాత్ ఉగ్రవాద సంస్థలకు మధ్యవర్తిగా వ్యవహరించేవాడు. నిధుల మార్పిడి, సమాచార మార్పిడి వంటి కీలక అంశాల్లో అతడు పాత్ర పోషించినట్లు తేలింది. ఈ కేసులో అతడిపై 2022లో ప్రత్యేక కోర్టులో ఛార్జిషీట్ కూడా దాఖలు చేశారు. అయినప్పటికీ, అతడు ప్రభుత్వ ఉద్యోగంలో కొనసాగడం పలు ప్రశ్నలకు దారితీసింది. చివరికి ఇప్పుడు అతడిని సేవల నుంచి తొలగించడం జరిగింది.

# కవిత ప్లాన్ వర్కౌట్ అయ్యేనా?

మొదటిపేజీ తరువాయి



హాట్ టాపిక్ అవుతోంది. ఈ నెల 25వ తేదీన కొత్త పార్టీని అనౌన్స్ చేయబోతున్నట్లు కవిత ఇప్పటికే ప్రకటించగా ఆమె పెట్టబోయే పార్టీ పేరుపై కొత్త చర్చ రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారింది.

బీఆర్ఎస్‌తో తెగతెంపులు జరిగాక కవిత రాజకీయ ప్రస్థానం ఎలా ఉండబోతోంది అనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కూతురు కావడంతో ఆమె తీసుకోబోయే నిర్ణయంపై అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో తాను కొత్త రాజకీయ పార్టీ పెట్టబోతున్నట్లు చెప్పిన కవిత ఆ మేరకు కసరత్తును వేగవంతం చేశారు. అయితే నిన్న మొన్నటి వరకు కవిత కొత్త పార్టీ పేరుతెలంగాణ ప్రజా జాగృతి అనే ప్రచారం జరుగగా తాజాగా బిగ్ ట్విస్ట్ వినిపిస్తోంది. కేసీఆర్ వదిలేసిన టీఆర్ఎస్ పేరు కలిసి వచ్చేలా కవిత తన నూతన రాజకీయ మార్గానికి బాటలు వేస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. దీంతో పాత ఉద్యమ పార్టీ పేరుతో కొత్త రాజకీయ అజెండాతో కవిత చేయబోతో పాలిటిక్స్ రాష్ట్ర రాజకీయాల్లో ఎలాంటి పరిణామాలు దారి తీస్తుందో అనే ఉత్కంఠ నెలకొంది.

**బీఆర్ఎస్‌కు బిగ్ షాక్?:**

జరుగుతున్న ప్రచారం ప్రకారం టీఆర్ఎస్ పేరుతో కవిత పార్టీని స్థాపిస్తే ఇది బీఆర్ఎస్‌ను భారీగా దెబ్బ తీసే అవకాశం ఉండనుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్‌లో ఉన్న అసంతృప్త నేతలంతా కవిత టీమ్ లోకి చేరే అవకాశం ఉందని తెలుస్తోంది. బీఆర్ఎస్‌లో అవకాశాలు దక్కని వారంతా కవిత వెంట నడిస్తే అది గులాబీ పార్టీ ఓటు బ్యాంకుపై భారీగా ప్రభావం చూపే అవకాశం లేకపోలేదనే చర్చ జరుగుతోంది. ఇక కవితకు ఉద్యమ కాలం నాటి నుంటి యాక్టివ్ పాలిటిక్స్ సాగిస్తున్న కవిత రాబోయో రోజుల్లో ఎలాంటి వ్యూహాలతో రాబోతున్నారు? ఆమె రాకతో ఎవరికి డ్యామేజ్? మరెవరికి మైలేజ్ రాబోతోంది అనేది కాలమే సమాధానం చెప్పనుంది.

# ఉత్తమ సేవకు ప్రశంస పత్రం

- **ప్రశంస సేవకు గౌరవం భవాని అలేఖ్య**

**ఆదిలాబాద్ జిల్లా, బోథ్ ఏప్రిల్ 08(డి డి 9):-**

బోత్ మండలంలోని పొచ్చేరా ఆరోగ్య ఉపకేంద్రం లో ఎం ఎల్. హెచ్ పి గా విధులు నిర్వహిస్తున్న భవాని అలేఖ్య కు ఉత్తమ విధులు నిర్వహించినందుకు గాను ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆదిలాబాద్ లో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ రాజార్ష మరియు రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ నరేందర్ మరియు రిమ్స్ జిల్లా వైద్యాధికారి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న భవాని అలేఖ్య కు సన్మానం చేయటం జరిగింది .రాష్ట్ర నాయకులు. బీసీ సంఘం నాయకులు యమ ముత్యం. దశరథ్. బదుగు సతీష్,కోలా బాపు యువత శాలువతో సన్మానించి బహుమతి అందజేయడం జరిగింది



# రైస్ మిల్లులో రేషన్ బియ్యం నిల్వలు పట్టివేత

- **450 క్వింటాళ్ల బియ్యం, ఆటో స్వాధీనం**
- **సీసీఎస్ పోలీసుల మెరుపు దాడి**

**బోధన్, నిజామాబాద్ జిల్లా 08 ఏప్రిల్ (డీడీ9 వార్త):**

పేదల బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచి, పక్కదారి పట్టిస్తున్న అక్రమార్కులపై నిజామాబాద్ సీసీఎస్ పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. జిల్లా పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు సీసీఎస్ ఇంచార్జ్ ఏసీపీ మస్తాన్ వాలి పర్యవేక్షణలో బుధవారం బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెగడపల్లి గ్రామంలో సోదాలు చేపట్టారు. గ్రామంలోని శ్రీ రాఘవేంద్ర బిన్నీ రైస్ మిల్లులో రేషన్ బియ్యం నిల్వ ఉంచినట్లు అందిన సమాచారంతో పోలీసులు తనిఖీలు నిర్వహించగా, సుమారు 450 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం లభ్యమైంది. బియ్యంతో పాటు అక్రమ రవాణాకు సిద్ధంగా ఉన్న టాటా ఏస్ ఆటోను TS 16 T 0397 పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన బియ్యం నిల్వలను, వాహనాన్ని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం బోధన్ రూరల్ ఎస్హెచ్ఓకు అప్పగించారు. ప్రభుత్వ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసినా లేదా అక్రమంగా విక్రయించినా కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు. ఈ దాడుల్లో సీసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.




# విచ్చలవిడిగా మొరం దందా – అధికారుల నిర్లక్ష్యమా?

**బీర్కూర్, ఏప్రిల్ 08(డిడి9 వార్త):**



బీర్కూర్ మండలంలోని బరంగేడ్గి గ్రామంలోకి అక్రమంగా మొరం రావడంపై గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి పడితే చాలు మొరంభకాసురులు మేల్కొని, ట్రాక్టర్లు మరియు ఇతర వాహనాలతో మొరం తవ్వకాలను విచ్చలవిడిగా నిర్వహిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రాత్రంతా ఈ తవ్వకాలు కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం గాఢ నిద్రలో ఉన్నారేమో అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.గ్రామస్తుల కథనం ప్రకారం, ప్రభుత్వ పథకాల కోసం, ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన మొరం అందుబాటులో లేకపోతున్నప్పటికీ, ప్రైవేట్ వ్యక్తులకు మాత్రం ఎలాంటి అడ్డంకులు లేకుండా మొరం తరలింపులు జరుగుతున్నాయని చెబుతున్నారు. దీంతో ఈ వ్యవహారంపై అనేక అనుమానాలు తలెత్తుతున్నాయని వారు అంటున్నారు.అధికారుల నిర్లక్ష్యమేనా? లేక మరేదైనా కారణమా? అనే ప్రశ్నలు ఇప్పుడు గ్రామంలో చర్చనీయాంశంగా మారాయి. రాత్రి వేళల్లో జరుగుతున్న ఈ అక్రమ మొరం రవాణా తక్షణమే ఆపాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.ఈ ఘటనపై సంబంధిత అధికారులు స్పందించి, విచారణ జరిపి నిజానిజాలు వెలికితీయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# మిడ్ వైఫరీ శిక్షణకు శ్రీకారం

**మొదటిపేజీ తరువాయి**

సేఫ్ మదర్ హుడ్ డే కార్యక్రమంలో మంత్రి పాల్గొని ఈ విషయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాతృత్వం ప్రతి మహిళ జీవితంలో ఒక ప్రత్యేకమైన దశ అని, ఈ సమయంలో సురక్షితమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. గర్భిణుల ఆరోగ్యం కేవలం వ్యక్తిగత అంశం మాత్రమే కాకుండా కుటుంబం, సమాజం మొత్తం ఆరోగ్యానికి పునాది అని వివరించారు.రాష్ట్రంలో ప్రతి ఏడాది లక్షలాది గర్భిణులకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా సమగ్ర వైద్య సేవలు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. గర్భధారణ ప్రారంభం నుంచి ప్రసవం వరకు అవసరమైన అన్ని పరీక్షలు, చికిత్సలు ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు. యాంటీనేటల్ చెకప్‌లు, స్కానింగ్‌లు, రక్తపరీక్షలు వంటి సేవలు సమయానికి అందేలా పర్యవేక్షణ జరుగుతోందని వివరించారు.

రక్తహీనత సమస్యను తగ్గించేందుకు గర్భిణులకు ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు, కాల్షియం సప్లిమెంట్లు అందిస్తున్నామని చెప్పారు. అవసరమైన వారికి ఐరన్ ఇంజెక్షన్లు కూడా అందిస్తున్నామని తెలిపారు. ప్రతి గర్భిణీకి సరైన పోషకాహారం అందేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు.అదేవిధంగా, హైరిస్క్ గర్భిణులను ముందుగానే గుర్తించి ప్రత్యేక వైద్య పర్యవేక్షణలో ఉంచుతున్నామని మంత్రి తెలిపారు. ఇది తల్లి, శిశువు ఆరోగ్యాన్ని కాపాడటానికి ఎంతో ఉపయోగపడుతోందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో గర్భిణులను ఆసుపత్రులకు తరలించేందుకు 102 అంబులెన్స్ సేవలను అందుబాటులో ఉంచామని చెప్పారు. ఇంటి నుంచి ఆసుపత్రికి, తిరిగి ఇంటికి కూడా ఉచితంగా రవాణా సదుపాయం కల్పిస్తున్నామని వివరించారు.

"అనీమియా ముక్త భారత్" కార్యక్రమంలో రాష్ట్రం ముందంజలో ఉందని మంత్రి పేర్కొన్నారు. మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ "ఆరోగ్య మహిళ" కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి మంగళవారం మహిళలకు ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు.మహిళల ఆరోగ్య సంరక్షణలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు ఉచితంగా 30 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. లక్షలాది మహిళలు ఈ సేవలను వినియోగించుకుంటున్నారని చెప్పారు. సర్వైకల్ క్యాన్సర్‌ను నివారించేందుకు బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందిస్తున్నామని వివరించారు.

సహజ ప్రసవాలను ప్రోత్సహించేందుకు మిడ్‌వైఫరీ సేవలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇప్పటికే వందలాది నర్సులకు ఈ శిక్షణ ఇచ్చామని, త్వరలోనే మరింత విస్తరించనున్నామని చెప్పారు. ప్రభుత్వ నర్సింగ్ కాలేజీల్లో ప్రత్యేక మిడ్‌వైఫరీ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి, నైపుణ్యాన్ని పెంచాలని నిర్ణయించామని వెల్లడించారు.ఆరోగ్య రంగంలో మానవ వనరుల కొరతను తీర్చేందుకు ప్రభుత్వం పెద్దఎత్తున నియామకాలు చేపడుతోందని మంత్రి తెలిపారు. గత రెండేళ్లలో వేలాది ఉద్యోగాలను భర్తీ చేసి ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేశామని చెప్పారు. అందులో నర్సింగ్ పోస్టులే ఎక్కువగా ఉన్నాయని వివరించారు. త్వరలోనే మరిన్ని నర్సింగ్ పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపారు.

కొత్త నర్సింగ్ కాలేజీలను స్థాపించడం ద్వారా వైద్య విద్యకు మరిన్ని అవకాశాలు కల్పిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ఇది భవిష్యత్తులో నైపుణ్యంతో కూడిన నర్సింగ్ సిబ్బందిని తయారు చేయడానికి దోహదపడుతుందని అన్నారు. గర్భిణుల ఆరోగ్యం, మహిళల సంక్షేమం, శిశువుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపడుతోందని మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. ఆరోగ్య రంగంలో ఈ మార్పులు భవిష్యత్తులో సమాజానికి మంచి ఫలితాలు ఇస్తాయని, ప్రతి మహిళ సురక్షితంగా, గౌరవంగా ప్రసవం పొందేలా చర్యలు కొనసాగిస్తామని తెలిపారు.



## మహోర్ ఘడ్ దత్తత్రేయుని పుణ్యక్షేత్ర ములో కొత్త పీఠాధిపతిగా శ్రీ మహంత్ డాక్టర్ గణేశ్వర్ మహారాజ్.

**బజార్ హత్నూర్, ఏప్రిల్ 08 (డిడి 9వార్త న్యూస్ ):**

మహారాష్ట్ర లోని నాందేడ్ జిల్లాలోని కిన్వాట్ తాలుక లోని శ్రీ దత్తాత్రేయుడు కొలువు దీరిన దత్త సంస్థాన్ మాహూర్ ఘడ్,రేణుక ఎల్లమ్మ, పరశురాముడు (నాందేడ్ జిల్లా) నెలవైన పుణ్యక్షేత్రంలో ఇటీవల పీఠాధిపతి మరణించారు.ఆయన స్థానమును భర్తీ చేస్తూ కొత్త పీఠా ధిపతిగా (మంత్ మహారాజ్) అలంకరించిన శ్రీ మహంత్ డాక్టర్ గణేశ్వర్ మహారాజ్ ( శ్యాంమహారాజ్ ) నాందేడ్ జిల్లాకు చెందిన ఆయనను నియమించారు.ఇక ముందు మహోర్లో జరిగే అన్ని అధ్యాత్మిక కార్యక్రమం లు ఈ మహారాజ్ అధ్వర్యంలోజరుగుతాయని ఆ సంస్థానం వారు ప్రకటించారు.




# కాల్పుల విరమణను స్వాగతించిన భారత్

**మొదటిపేజీ తరువాయి**

శాశ్వత శాంతికి మార్గం సుగమం చేయగలదని భారత్ భావిస్తోంది.గత కొద్ది వారాలుగా అమెరికా-ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. ఈ ఘర్షణల ప్రభావం నేరుగా అక్కడి ప్రజలపై పడింది. సాధారణ జీవనం దెబ్బతింది. భద్రతా సమస్యలు పెరిగాయి. అనేక ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా విదేశీయులు, విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో కాల్పుల విరమణ నిర్ణయం ప్రజలకు కొంత ఊరటనిచ్చే అంశంగా భావిస్తున్నారు.

ఈ యుద్ధ పరిస్థితుల ప్రభావం కేవలం ఆ ప్రాంతానికే పరిమితం కాలేదు. ప్రపంచవ్యాప్తంగా ఇంధన సరఫరాపై కూడా ప్రభావం పడింది. చమురు రవాణా మార్గాలు దెబ్బతినడంతో ధరలు మారాయి. అంతర్జాతీయ వాణిజ్య వ్యవస్థల్లో కూడా అంతరాయం ఏర్పడింది. అనేక దేశాలు ఈ పరిస్థితిని ఆందోళనగా గమనిస్తున్నాయి. ముఖ్యంగా గల్ఫ్ ప్రాంతం మీద ఆధారపడిన దేశాలకు ఇది పెద్ద సమస్యగా మారింది.ఈ నేపథ్యంలో భారత్ స్పష్టంగా ఒక విషయం తెలిపింది. యుద్ధం ద్వారా సమస్యలకు పరిష్కారం దొరకదని, చర్చలు మరియు దౌత్యపరమైన చర్యలే సరైన మార్గమని పేర్కొంది. అన్ని పక్షాలు శాంతియుతంగా సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించింది. ఉద్రిక్తతలను తగ్గించడానికి పరస్పర సంభాషణలు అవసరమని అభిప్రాయపడింది.

ప్రపంచ వాణిజ్యానికి అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధి అంశంపై కూడా భారత్ స్పందించింది. ఈ జలసంధి ద్వారా రోజుకు భారీ స్థాయిలో చమురు రవాణా జరుగుతుంది. అందువల్ల అక్కడ నౌకల రాకపోకలు ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగాలని భారత్ కోరుకుంది. ఈ మార్గం సురక్షితంగా ఉండటం ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు చాలా ముఖ్యమని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది.అమెరికా అధ్యక్షుడు ఇరాన్‌తో రెండు వారాల పాటు సైనిక చర్యలు నిలిపివేస్తున్నట్లు ప్రకటించిన తర్వాత ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఇరాన్ కూడా తాత్కాలికంగా హర్మూజ్ జలసంధిని తెరవడానికి అంగీకరించింది. దీంతో ఆ ప్రాంతంలో కొంత స్థిరత్వం ఏర్పడే అవకాశముందని భావిస్తున్నారు. రెండు దేశాలు కూడా ప్రత్యక్షంగా యుద్ధాన్ని కొనసాగించకుండా వెనక్కి తగ్గడం కీలక నిర్ణయంగా పరిగణిస్తున్నారు.



ఇదిలా ఉండగా, ఇరాన్‌లో ఉన్న భారతీయుల భద్రతపై భారత్ ప్రత్యేక దృష్టి పెట్టింది. కాల్పుల విరమణ ప్రకటించిన కొద్ది గంటలకే టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం ఒక అత్యవసర సూచన జారీ చేసింది. ఇరాన్‌లో ఉన్న భారత పౌరులు వీలైనంత త్వరగా అక్కడి నుంచి బయలుదేరాలని సూచించింది. అయితే, ఇది ఎంబసీ సమన్వయంతోనే చేయాలని స్పష్టం చేసింది. స్వయంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోకుండా, అధికారుల సూచనలు పాటించాలని హెచ్చరించింది.ప్రస్తుతం అక్కడ ఉన్న భారతీయుల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్లు, ఈమెయిల్ సదుపాయాలను కూడా అందుబాటులో ఉంచింది. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సంప్రదించాలని సూచించింది. ఇప్పటికే కొంతమంది భారతీయులు స్వదేశానికి చేరుకున్నారని అధికారులు తెలిపారు. మిగిలిన వారిని కూడా సురక్షితంగా తీసుకురావడానికి చర్యలు కొనసాగుతున్నాయి. ఈ పరిస్థితుల నేపథ్యంలో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఎలా పెరిగాయన్నది కూడా గమనించాల్సిన అంశమే. ఫిబ్రవరి చివర్లో జరిగిన దాడులతో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. ఆ ఘటన తర్వాత ఇరాన్ ప్రతీకార చర్యలకు దిగడంతో యుద్ధం మరింత విస్తరించింది. గల్ఫ్ ప్రాంతం మొత్తం ఉద్రిక్తంగా మారింది. అనేక దేశాలు అప్రమత్తమయ్యాయి.ప్రస్తుతం ప్రకటించిన ఈ కాల్పుల విరమణ ఒక తాత్కాలిక ఉపశమనం మాత్రమే అయినప్పటికీ, దీన్ని శాంతి దిశగా తీసుకెళ్లే అవకాశం ఉంది. ప్రపంచ దేశాలు ఈ పరిణామాలను దగ్గరగా గమనిస్తున్నాయి. భారత్ కూడా శాంతి, స్థిరత్వానికి ప్రాధాన్యత ఇస్తూ అన్ని పక్షాలకు సమన్వయం, చర్చల మార్గాన్ని సూచిస్తోంది. ఇకపై ఈ విరమణ శాశ్వత పరిష్కారానికి దారితీస్తుందా లేదా అన్నది రాబోయే రోజులలో తేలనుంది.

# వేసవిలో నీటి కొరత లేకుండా చర్యలు

**మొదటిపేజీ తరువాయి**

అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. సచివాలయంలో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో మిషన్ భగీరథ తాగునీటి సరఫరా, ఉపాధి హామీ పథకం అమలు, అలాగే ఏజెన్సీ ప్రాంతాల్లో పెసా చట్టం అమలు వంటి కీలక అంశాలపై మంత్రి సమగ్రంగా చర్చించారు. ఈ సమావేశంలో ఉన్నతాధికారులు పాల్గొని వివిధ విభాగాల పనితీరుపై నివేదికలు సమర్పించారు.

అధికారుల వివరాల ప్రకారం రాష్ట్రంలోని ప్రధాన రిజర్వాయర్లలో తాగునీటి అవసరాలకు సరిపడా నిల్వలు ఉన్నాయని తెలిపారు. కృష్ణా, గోదావరి నదీ పరివాహక ప్రాంతాల నుంచి నీటి సరఫరా కొనసాగుతున్నందున ప్రస్తుతం పరిస్థితి నియంత్రణలో ఉందని పేర్కొన్నారు. వేసవి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ముఖ్య జలాశయాల్లో నీటి వినియోగాన్ని జాగ్రత్తగా నిర్వహిస్తున్నట్లు వివరించారు.అయితే, నీటి సరఫరా విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి రోజూ నీటి సరఫరా పరిస్థితిపై సమగ్ర నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా నీటి మూలాల్లో కొరత కనిపిస్తే వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. పైప్‌లైన్‌లలో లీకేజీలు, సరఫరాలో అంతరాయాలు వంటి సమస్యలను ఆలస్యం లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు.

ప్రజలకు అందుబాటులో ఉన్న 1916 టోల్‌ఫ్రీ సేవను మరింత సమర్థవంతంగా వినియోగించాలన్నారు. ఈ నంబర్‌కు వచ్చే ఫిర్యాదులను వేగంగా పరిష్కరించడమే కాకుండా, ప్రజల్లో ఈ సేవపై మరింత అవగాహన పెంచాలని చెప్పారు. నీటి సరఫరాకు సంబంధించిన మౌలిక సదుపాయాలపై పూర్తి స్థాయి డేటా సేకరణ చేసి భవిష్యత్ ప్రణాళికలకు ఉపయోగపడేలా నిర్వహించాలని సూచించారు.వేసవి ప్రత్యేక చర్యల్లో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో హ్యాండ్‌పంపులు, మోటార్లు, పైప్‌లైన్‌ల మరమ్మతులు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. నీటి సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు. గ్రామీణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు అందేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో ఉపాధి హామీ పథకం అమలుపై కూడా మంత్రి సమీక్షించారు. ముఖ్యంగా అడవి, దూర ప్రాంతాల్లో నెట్‌వర్క్ సమస్యల కారణంగా ఫేషియల్ రికగ్నిషన్ ద్వారా హాజరు నమోదు చేయడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని అధికారులు తెలిపారు. ఈ సమస్య పరిష్కారానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని మంత్రి నిర్ణయించారు.అలాగే, ఉపాధి హామీ పథకంలో కార్మికులకు వేతనాలు ఆలస్యంగా అందుతున్న సమస్యను మంత్రి ప్రస్తావించారు. గత మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న చెల్లింపులను తక్షణమే విడుదల చేయాలని కేంద్రాన్ని కోరనున్నట్లు చెప్పారు. రాష్ట్రం ఉపాధి కల్పనలో దేశంలో ముందంజలో ఉండడం గర్వకారణమని, రోజుకు లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్నామని తెలిపారు.

ఏజెన్సీ ప్రాంతాల్లో పెసా చట్ట అమలుపై మంత్రి ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ చట్టం ద్వారా గిరిజనులకు హక్కులు కల్పించడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో పెసా పరిధిలో ఉన్న గ్రామాల్లో చట్టాన్ని పూర్తిగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సభలకు అధికారాలను బలోపేతం చేసి, అటవీ వనరులు, సహజ సంపదల వినియోగంపై నిర్ణయాధికారం వారికి ఇవ్వాలని స్పష్టం చేశారు.అధికారులు, ప్రజాప్రతినిధులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి పెసా చట్టంపై అవగాహన పెంచాలని సూచించారు. జిల్లా స్థాయిలో సమన్వయం కోసం ప్రత్యేక అధికారులను



నియమించి, గ్రామ స్థాయిలో మొబిలైజర్లను నియమించాల్సిన అవసరాన్ని తెలిపారు.

మిషన్ భగీరథ, ఉపాధి హామీ, పెసా చట్టం అమలు వంటి కార్యక్రమాలు పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్ష సమావేశాలు నిర్వహించి పనుల పురోగతిని పరిశీలిస్తామని తెలిపారు.వేసవి కాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ప్రజల సహకారంతో నీటి వనరులను సంరక్షిస్తూ, సమర్థవంతంగా వినియోగిస్తే సమస్యలు నివారించవచ్చని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు ప్రజలు సహకరించాలని కోరారు.

# గర్భిణీలు ప్రభుత్వ ప్రసూతి సేవలను సద్వినియోగం చేసుకోవాలి







- **సురక్షిత మాతృత్వం కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**కామారెడ్డి, ఏప్రిల్ 08(డిడి9 వార్త):**





ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వైద్య శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 6 నుండి 11 వరకు నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఐడివోసి సమావేశ మందిరంలో సురక్షిత మాతృత్వం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల ఆరోగ్య సంరక్షణకు సురక్షిత మాతృత్వం కార్యక్రమాలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. తల్లి, శిశు ఆరోగ్యం రాష్ట్ర అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యమైన అంశమని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలు, ప్రసూతి సేవలను గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ స్థాయిలో ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు ఆరోగ్య సిబ్బంది మరింత చురుకుగా పని చేయాలని ఆయన ఆదేశించారు.అంగన్‌వాడీ మరియు ఆశా కార్యకర్తలు గ్రామ స్థాయిలో గర్భిణీ స్త్రీలను గుర్తించి వారికి అవసరమైన వైద్య పరీక్షలు, పోషకాహారం, టీకాలు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తల్లి, శిశు ఆరోగ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సురక్షిత మాతృత్వంపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు. ఇందులో గర్భిణీ స్త్రీల ఆరోగ్యం, ప్రసవానికి ముందు మరియు తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషకాహారం ప్రాముఖ్యత, తల్లి-శిశువు సురక్షితంగా ఉండే విధానాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న నిపుణులైన వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలు గర్భధారణ సమయంలో తల్లులు ఎదుర్కొనే సమస్యలు, వాటి నివారణ మార్గాలు, సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. అలాగే సురక్షిత ప్రసవం కోసం ఆసుపత్రుల్లోనే ప్రసవం జరగాలని సూచించారు.ఈ వర్క్‌షాప్‌ను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి సమాజంలో సురక్షిత మాతృత్వంపై అవగాహన పెంపొందించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రవీందర్, వైద్య శాఖ అధికారులు, ఆరోగ్య సిబ్బంది మరియు ఇతర సంబంధిత విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాల రోడ్లకు అటవీ అనుమతులు వెంటనే కల్పించాలి

- గిరిజన గ్రామాల రోడ్లకు అటవీ అనుమతులు వెంటనే కల్పించాలి
- పలు ప్రాంతాల్లో కావలసిన 3 పేస్ విద్యుత్ కొరకు అటవీ అధికారులు ఇబ్బందులు పెట్టొద్దు
- గిరి వికాసం బోర్ వేల్స్ కు అనుమతి ఇవ్వాలి
- గ్రామాల్లో బలవంతంగా ప్లాంటేషన్లు చేయకూడదు



**ఆదిలాబాద్ జిల్లా బోథ్ : (డిడి 9 వార్త )**

అటవీ సమస్యలపై ఈరోజు మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులతో హైదరాబాద్ లో జరిగిన సమీక్ష సమావేశానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ బోథ్ నియోజకవర్గంలో గల అనేక గిరిజన గ్రామాలకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు కనీస రోడ్డు సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా గ్రామాలకు బీటీ రోడ్లు నిర్మించేందుకు అటవీ అనుమతులు కల్పించాలి.

బోథ్ నియోజకవర్గంలో గల అనేక గ్రామాలకు ఇప్పటికి కనీస విద్యుత్ సౌకర్యాలు లేకపోవడం బాధాకరం. విద్యుత్ సౌకర్యాలు లేని గ్రామాల్లో 3 పేస్ విద్యుత్ సరఫరా కొరకు తక్షణమే అనుమతులు కల్పించాలి.గిరి వికాసంలో భాగంగా మంజూరు అవుతున్న బోర్లకు అటవీ అధికారులు అడ్డుకొని గిరిజన రైతులకు అన్యాయం చేయొద్దని అనేక గ్రామాల్లో అటవీ అధికారులు బలవంతపు మొక్కలు నాటడం సరికాదని ఆ కార్యక్రమాలను వెంటనే ఆపేయ్యలని సూచించారు.



# మహిళా పోలీసులు ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి: సీపీ సాయి చైతన్య

**నిజామాబాద్ జిల్లా 08 ఏప్రిల్ (డీడీ9 వార్త):**

వృత్తిరీత్యా ఒత్తిడితో కూడిన విధి నిర్వహణలో ఉండే మహిళా పోలీసులు తమ ఆరోగ్యాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయకూడదని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సూచించారు. బుధవారం జిల్లా పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ హైదరాబాద్, ఇందూర్ క్యాన్సర్ హాస్పిటల్ నిజామాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో మహిళా సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన ఉచిత మెగా క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... నిరంతరం 24 గంటల పాటు ప్రజా సేవలో నిమగ్నమయ్యే సిబ్బందికి శారీరక దృఢత్వం ఎంతో అవసరమని, శరీరం సహకరించినప్పుడే విధులను సమర్థవంతంగా నిర్వహించగలమని పేర్కొన్నారు. మందులు వాడటం కంటే ముందస్తు జాగ్రత్తలు పాటించడం మేలని, ఆహారపు అలవాట్లపై అవగాహన పెంచుకోవాలని కోరారు. మార్కెట్లో లభించే పండ్లను శుభ్రంగా కడిగి తీసుకోవాలని, సులభంగా జీర్ణమయ్యే పోషకాహారానికే ప్రాధాన్యం ఇవ్వాలని హితవు పలికారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలను ఆదిలోనే అరికట్టవచ్చని స్పష్టం చేశారు. క్యాన్సర్ వంటి మహమ్మారిని ముందస్తుగా గుర్తిస్తే చికిత్స సులభమవుతుందని, ముఖ్యంగా మహిళలు 30 ఏళ్లు దాటిన తర్వాత ప్రతి మూడేళ్లకు ఒకసారి పాప్ స్మియర్ పరీక్ష, 40 ఏళ్లు పైబడిన వారు రెండేళ్లకు ఒకసారి మామోగ్రఫీ పరీక్షలు చేయించుకోవాలని ఈ సందర్భంగా వైద్యులు అవగాహన కల్పించారు. శిబిరానికి వచ్చిన మహిళా సిబ్బందికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. సామాజిక బాధ్యతతో ఈ కార్యక్రమాన్ని చేపట్టిన గ్రేస్ ఫౌండేషన్, ఇందూర్ హాస్పిటల్ ప్రతినిధులను సీపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు జి.బస్వారెడ్డి, కె.రాంచందర్ రావ్, పోలీస్ యూనిట్ డాక్టర్ సరళ, ఇందూర్ హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ అమర్ దీపిక, డాక్టర్లు పి.అరవింద్, శైలజ, రితిక, రవీంద్రనాథ్ సూరి, కోఆర్డినేటర్ మధుతో పాటు నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ సబ్ డివిజన్ల మహిళా సిబ్బంది పాల్గొన్నారు.








# మనుషులను వేటాడుతున్న కుక్కలు...
# గ్రామస్తుల్లో భయం

**బీర్కూర్, ఏప్రిల్ 08(డిడి9 వార్త):**





బీర్కూర్ మండలంలో తిరుగుతున్న కుక్కల గుంపు ప్రజలను వేటాడుతున్న ఘటనతో గ్రామస్తుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. బుధవారం ఉదయం నుండి ఇప్పటివరకు ఆరుగురిపై ఈ కుక్కలు దాడి చేసి గాయపరిచినట్లు గ్రామస్తులు తెలిపారు. గాయపడిన వారిని స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గ్రామంలో పెద్ద ఎత్తున తిరుగుతున్న ఈ కుక్కలు ప్రజలపై దాడి చేస్తుండడంతో చిన్న పిల్లలు, వృద్ధులు బయటకు రావడానికి భయపడుతున్నారు.ముఖ్యంగా ఉదయం మరియు సాయంత్రం సమయాల్లో వీటి సంచారం ఎక్కువగా ఉండటంతో గ్రామస్తులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.ఈ పరిస్థితిపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తూ సంబంధిత అధికారులు వెంటనే స్పందించి గ్రామంలో తిరుగుతున్న గ్రామంలోని కుక్కలను పట్టుకొని ప్రజలను రక్షించాలని కోరుతున్నారు. అలాగే పశుసంవర్ధక శాఖ, గ్రామపంచాయతీ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకొని ఇటువంటి ఘటనలు మళ్లీ జరగకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.గ్రామంలో పెరుగుతున్న ఈ సమస్యపై అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకుంటేనే ప్రజలు భయాందోళనల నుంచి బయటపడతారని గ్రామస్తులు అంటున్నారు.

# సీఎం కప్ విజేతకు సీపీ అభినందనలు

**నిజామాబాద్ జిల్లా 08 ఏప్రిల్ (డీడీ9 వార్త):**

హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ఇటీవల నిర్వహించిన రెండో ఎడిషన్ సీఎం కప్2025 క్రీడల్లో రజత పతకం సాధించిన కే. తరుణ్ రాజ్ ను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య బుధవారం ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా స్పెషల్ బ్రాంచ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ కె.కిరణ్ కుమార్ కుమారుడైన తరుణ్ రాజ్.. అండర్ 17 షటిల్ బ్యాడ్మింటన్ విభాగంలో అద్భుత ప్రతిభ కనబరిచి ఫైనల్ వరకు చేరుకుని సిల్వర్ మెడల్‌తో పాటు ప్రశంసా పత్రాన్ని అందుకున్నాడు. ఈ సందర్భంగా కమిషనరేట్ కార్యాలయంలో తరుణ్ రాజ్‌ను సీపీ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ అధికారుల పిల్లలు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించడం ఎంతో సంతోషకరమని, తరుణ్ సాధించిన ఈ విజయం నిజామాబాద్ జిల్లాకే కాకుండా పోలీస్ శాఖకు గర్వకారణమని సీపీ కొనియాడారు. క్రీడల్లో రాణించాలనుకునే సిబ్బంది పిల్లలకు తమ శాఖ తరపున పూర్తి సహకారం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీశైలం, ఎస్సై సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా మానాల మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**నిజామాబాద్ జిల్లా 08 ఏప్రిల్ (డీడీ9 వార్త):**

రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి కేక్ కట్ చేసి మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంకేట రవి మాట్లాడుతూ.. సహకార రంగ అభివృద్ధికి మోహన్ రెడ్డి అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవని కొనియాడారు. ఆయన నాయకత్వంలో ఈ రంగం మరిన్ని మైలురాళ్లను అధిగమించాలని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో మండల స్థాయి ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు ఆయన అభిమానులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.



# వరద ముంపునకు గురైన గిరిజన గురుకుల పాఠశాలకు గ్రీన్కో ఫౌండేషన్ ఆపన్నహస్తం

- కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సమక్షంలో కంప్యూటర్ల అందజేత

**కామారెడ్డి, ఏప్రిల్ 08(డిడి9 వార్త):**

కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట్ మండలంలోని సరంపల్లి గ్రామంలో ఉన్న గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల గత ఏడాది కురిసిన భారీ వర్షాలు మరియు వరదల కారణంగా తీవ్ర నష్టాన్ని చవిచూసింది. ముఖ్యంగా పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్ పూర్తిగా నీటమునిగి పాడవడంతో విద్యార్థుల చదువుకు ఆటంకం ఏర్పడింది.ఈ విషయాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ బి. అమర్ సింగ్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి తక్షణ సాయం అందించేందుకు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో గ్రీన్కో ఫౌండేషన్ ముందుకు వచ్చి పాఠశాలకు కంప్యూటర్లను అందజేసింది.జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సమక్షంలో గ్రీన్కో ఫౌండేషన్ ప్రతినిధులు పాఠశాలకు అవసరమైన కంప్యూటర్లను బుధవారం అధికారికంగా అందజేశారు. దీంతో విద్యార్థులు తిరిగి కంప్యూటర్ విద్యను కొనసాగించేందుకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయి.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రీన్కో ఫౌండేషన్ ప్రతినిధులకు మరియు ఈ సహాయానికి ముందుండి సహకరించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# గర్భిణీల నమోదు, పిల్లలకు సమయానుకూల టీకాలు అందించాలి




- పల్లె దవాఖానలో గ్రామ ఆరోగ్య దినోత్సవాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి, ఏప్రిల్ 08(డిడి9 వార్త):**

"ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా బుధవారం దేవునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని శాబ్దిపూర్ పల్లె దవాఖానలో నిర్వహించిన గ్రామ ఆరోగ్య, పోషణ, పారిశుధ్య దినోత్సవం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అందుతున్న వైద్య సేవలపై పల్లె దవాఖాన వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలలో రక్తహీనత సమస్యను దృష్టిలో ఉంచుకొని, కలెక్టర్ సమక్షంలో ఒక గర్భిణీ స్త్రీకి హెమోగ్లోబిన్ పరీక్ష నిర్వహించారు. అలాగే షుగర్ పరీక్షలకు సంబంధించిన కిట్లను పరిశీలించారు.గ్రామ జనాభా ప్రాతిపదికన గర్భిణీ స్త్రీల నమోదు పూర్తిస్థాయిలో చేయాలని, పిల్లలకు సమయానుకూలంగా టీకాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోషణ, సీజనల్ వ్యాధులు, క్షయ, టీబీ, లెప్రసీ వంటి వ్యాధులపై గ్రామ సర్పంచ్, హెల్త్ కమిటీ సభ్యులు, వైద్య సిబ్బంది సమన్వయంతో ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించి సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. రవీందర్ గౌడ్, ప్రోగ్రాం ఆఫీసర్ డా. రాజు, మెడికల్ ఆఫీసర్, డీపీఓ పద్మజ, స్థానిక సర్పంచ్, మహిళా సంఘాల ప్రతినిధులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# నిరక్షరాస్యులైన తల్లిదండ్రుల కల నెరవేర్చిన కుమార్తె

**బజార్ హత్నూర్,ఏప్రిల్,08 (డిడి 9వార్త న్యూస్ ):-**



నిరక్షరాస్యులైన తల్లిదండ్రుల కల నెరవేర్చిన కుమార్తెమంచిర్యాలజిల్లా శ్రీరాంపూర్‌కు చెందిన ఏకారివెంకటేష్, లక్ష్మి దంపతులు నిరక్షరాస్యులైనప్పటికీ, తమ ఇద్దరు కుమార్తెలైన లిఖిత, రసజ్ఞలకు ఉన్నతచదువులుఅందించారు. తోపుడు బండిపై పండ్లు అమ్ముతూ కష్టపడి సంపాదించిన డబ్బుతో వారిని చదివించారు. పెద్ద కుమార్తె లిఖిత,ప్రణాళికాబద్ధమైన అధ్యయనంతో తొలిప్రయత్నంలోనే జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికై, తల్లిదండ్రుల కలను నిజం చేసుకున్నారు. ఆమె లాసెట్‌లో మంచి ర్యాంకులు సాధించి, ప్రస్తుతం ఎల్ఎల్ఎం ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. చిన్న కుమార్తె రసజ్ఞ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బీటెక్ (ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్) చేస్తున్నారు. లిఖిత తన విజయం వెనుక తల్లిదండ్రుల కష్టం,పట్టుదల ఉన్నాయని తెలిపారు.

# నిజామాబాద్‌లో భారీ సైబర్ నెట్‌వర్క్ గుట్టురట్టు

- రూ.152 కోట్ల సైబర్ మోసం బట్టబయలు
- నకిలీ పత్రాలతో ఖాతాలు తెరిచి అక్రమాలు
- తొమ్మిది మంది నిందితుల అరెస్ట్.. సీపీ సాయి చైతన్య వెల్లడి

**నిజామాబాద్ జిల్లా 08 ఏప్రిల్ (డీడీ9 వార్త):**

జిల్లా కేంద్రం వేదికగా సాగుతున్న ఒక అంతర్రాష్ట్ర సైబర్ మోసాల నెట్‌వర్క్‌ను నిజామాబాద్ పోలీసులు అత్యంత చాకచక్యంగా ఛేదించారు. నకిలీ ధ్రువపత్రాలతో బ్యాంకు ఖాతాలను సృష్టించి, వాటిని సైబర్ నేరగాళ్లకు విక్రయిస్తూ దేశవ్యాప్తంగా సాగుతున్న భారీ దోపిడీకి సహకరిస్తున్న ముఠా గుట్టును రట్టు చేశారు. ఈ వ్యవహారంలో ప్రధాన పాత్రధారులైన తొమ్మిది మంది నిందితులను బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడించారు. నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న బ్యాంకు ఖాతాల వివరాలను పరిశీలించగా, కేవలం మూడు నెలల స్వల్ప వ్యవధిలోనే సుమారు రూ.152 కోట్ల మేర భారీ ఎత్తున అనుమానాస్పద లావాదేవీలు జరిగినట్లు గుర్తించడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది.

నకిలీ పత్రాలే ముఠా ఆయుధం.. సీపీ కథనం ప్రకారం.. ఫోర్త్ టౌన్ ఇన్‌స్పెక్టర్ సతీష్ ఆధ్వర్యంలోని బృందం సైబర్ క్రైమ్ విభాగం సహకారంతో చేపట్టిన ప్రత్యేక ఆపరేషన్‌లో ఈ ముఠా ఆగడాలు వెలుగు చూశాయి. నిందితులు కర్ణాటక బ్యాంకులో తప్పుడు వ్యాపార ధ్రువపత్రాలను సమర్పించి కరెంట్ అకౌంట్లను తెరిచారు. ఇలా సృష్టించిన ఖాతాలను వీరు మధ్యవర్తుల ద్వారా దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న సైబర్ మోసగాళ్లకు విక్రయించేవారు. సైబర్ నేరాల ద్వారా అమాయకుల నుంచి దోచుకున్న నగదును నేరగాళ్లు ఈ నకిలీ ఖాతాల్లోకి మళ్లించేవారు. ఈ క్రమంలో జరిగిన లావాదేవీల విలువ రూ.152 కోట్లు దాటడం చూస్తే ఈ నెట్‌వర్క్ ఎంత విస్తృతంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. గతంలో ఈ కేసులో ఏడుగురిని అరెస్ట్ చేయగా, తాజా అరెస్టులతో మొత్తం సంఖ్య 16కు చేరింది. ఖాతాదారుల వివరాలను సరిగ్గా ధ్రువీకరించకుండా ఖాతాలు తెరిచిన బ్యాంకు అధికారుల పాత్రపై కూడా లోతైన దర్యాప్తు చేస్తున్నామని, వారిపై కూడా కఠిన చర్యలు తప్పవని సీపీ హెచ్చరించారు.




ఆశలకు లోంగి అకౌంట్లు అమ్మవద్దు.. ఈ సందర్భంగా ప్రజలకు పలు కీలక సూచనలు చేస్తూ సీపీ సాయి చైతన్య హెచ్చరికలు జారీ చేశారు. తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు వస్తాయనే ఆశతో వచ్చే ప్రకటనలను నమ్మవద్దని, అధిక కమిషన్ల కోసం తమ వ్యక్తిగత బ్యాంకు ఖాతాలను ఇతరులకు వాడకానికి ఇవ్వడం లేదా విక్రయించడం వంటివి చేస్తే చట్టపరంగా ఇబ్బందుల్లో పడతారని స్పష్టం చేశారు. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే లింకులను క్లిక్ చేయవద్దని, ఓటీపీ, పిన్ వంటి రహస్య వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని కోరారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు లేదా సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన పోలీసు బృందాన్ని సీపీ అభినందించారు. సమావేశంలో ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## పూలే జయంతి వేడుకలను విజయవంతం చేయాలి

**నిజామాబాద్ జిల్లా 08 ఏప్రిల్ (డీడీ9 వార్త):**

భారతీయ సమాజంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికిన సామాజిక సంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే 200వ జయంతి వేడుకలను ఈ నెల 11న నిర్వహించనున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ వెల్లడించారు. బుధవారం నిజామాబాద్ నగరంలోని సంఘ కార్యాలయంలో వివిధ బి.సి. కుల సంఘాల నాయకులతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలను విజయవంతం చేసేందుకు బీసీ బిడ్డలందరూ భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. శనివారం ఉదయం 9 గంటలకు హనుమాన్ జంక్షన్ వద్ద ఉన్న విగ్రహాల పార్కులో పూలే విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిస్తామని, అనంతరం 11 గంటలకు దుబ్బలోని మున్నూరు కాపు సంఘ భవనంలో ప్రభుత్వ సభ జరుగుతుందని వివరించారు. పూలే ఆశయాలను స్మరించుకుంటూ నిర్వహించే ఈ రెండు కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సన్నాహక సమావేశంలో బుస్స ఆంజనేయులు, కరిపే రవీందర్, కొయ్యాడ శంకర్, చంద్రకాంత్, వాసంజయ, కోడూరు స్వామి, ఆది శ్రీనివాస్, సాయి బసవ, విజయ్, మిద్దె రవి, దారం పోతన్న, కర్క రమేష్, అపర్ణ, రేఖ, గంగాధర్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి

**నిజామాబాద్ జిల్లా 08 ఏప్రిల్ (డీడీ9 వార్త):**

నిరుపేదల సొంతింటి కల సాకారం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని ఉప్లూర్ సర్పంచ్ ఏనుగందుల శైలేందర్ సూచించారు. బుధవారం కమ్మర్‌పల్లి మండలం ఉప్లూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇల్లు లేని నిరుపేదల కళ్లలో ఆనందం చూడాలనే సంకల్పంతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. మొదటి విడతలో ఇళ్లు మంజూరైన వారు వెంటనే పనులు ప్రారంభించి పూర్తి చేసుకోవాలని, నిర్మాణానికి నిధుల అవసరం ఉన్న ఐకేపీ మహిళా సంఘాల సభ్యులు సంబంధిత అధికారులను కలిసి రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అర్హులైన ప్రతి పేదవాడికి విడతల వారీగా ఈ పథకం వర్తింపజేసేలా కృషి చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీఓ రాజా శ్రీనివాస్ మాట్లాడుతూ గృహ నిర్మాణ పథకం అమలులో నిబంధనలు పాటిస్తూ పనులు వేగవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ తక్కురి శేఖర్, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, ఐకేపీ కమిటీ సభ్యులు ఎనేడ్ల గంగారెడ్డి, వార్డు సభ్యులు అంజిత్, సంతోష్, సాదుల్లా, సురేష్, రాకేష్, అజయ్, అనిల్, వీఓఏలు అనూష, ప్రేమల, రామ, సువర్ణతో పాటు లబ్ధిదారులు నరేష్, హరీష్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుతో స్థిరమైన ఆదాయం

**నిజామాబాద్ జిల్లా 08 ఏప్రిల్ (డీడీ9 వార్త):**

సాంప్రదాయ పంటలకు భిన్నంగా ఆయిల్ పామ్ సాగు వైపు మళ్లడం ద్వారా రైతులు తక్కువ పెట్టుబడితో 30 ఏళ్ల పాటు స్థిరమైన ఆదాయాన్ని పొందవచ్చని మండల ఉద్యానవన శాఖ అధికారి రాజు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఉప్లూర్ గ్రామ రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారిణి రమ్యశ్రీ ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు భారీగా రాయితీలు కల్పిస్తోందని తెలిపారు. ఈ పంటను ఒకసారి నాటితే నాలుగు ఏళ్ల నుంచి దిగుబడి ప్రారంభమై, మూడు దశాబ్దాల పాటు నిరంతర ఆదాయాన్ని ఇస్తుందని వివరించారు. ముఖ్యంగా కోతులు, అడవి పందుల బెడద ఉండదని, దొంగల భయం గానీ, దళారుల మోసం గానీ లేని సురక్షితమైన పంట అని ఆయన కొనియాడారు. వరి సాగుకు పట్టే నీటితో మూడింతల వైశాల్యంలో ఆయిల్ పామ్ పండించవచ్చని, కూలీల అవసరం కూడా చాలా తక్కువని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకం కింద రైతులకు అందుతున్న రాయితీలను ఆయన ఈ సందర్భంగా వివరించారు. మొక్కలపై 90 శాతం రాయితీ ఇస్తున్నామని, ఎకరానికి కేవలం రూ. 1000 డీడీ చెల్లిస్తే 50 మొక్కలను సరఫరా చేస్తామని తెలిపారు. అలాగే సాగు మొదలుపెట్టిన తొలి నాలుగేళ్లలో మొక్కల మధ్య అంతర పంటలైన పసుపు, మొక్కజొన్న, సోయా, కూరగాయలు పండించుకోవచ్చని, ఇందుకోసం ఎకరానికి ఏడాదికి రూ. 4,200 చొప్పున ప్రభుత్వం ప్రోత్సాహకం అందిస్తుందని చెప్పారు. బిందు సేద్యం ఏర్పాటుకు ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం, ఐదెకరాల లోపు ఉన్న చిన్న, సన్నకారు రైతులకు 90 శాతం, ఐదెకరాల పైబడిన వారికి 80 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రమేష్, ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధి మధు, గ్రామ రైతులు పాల్గొన్నారు.




## బోధన్‌లో రేషన్ బియ్యం పట్టివేత

**బోధన్, నిజామాబాద్ జిల్లా 08 ఏప్రిల్ (డీడీ9 వార్త):**

పేదల బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్న అక్రమార్కులపై నిజామాబాద్ సీసీఎస్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు సీసీఎస్ ఇన్‌చార్జ్ ఏసీపీ మస్తాన్ అలీ పర్యవేక్షణలో బుధవారం బోధన్ పట్టణంలో వరుసగా మెరుపు దాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. బోధన్ పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో ఉన్న ఓ రైస్ డిపోపై దాడి చేసిన పోలీసులు.. అక్రమంగా నిల్వ ఉంచిన 40 బ్యాగుల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు రూ. 45 వేలు ఉంటుందని అంచనా. అదేవిధంగా పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ సమీపంలో ఉన్న మరో డిపోపై సోదా చేసి రూ.55 వేలు విలువైన 55 బ్యాగుల బియ్యాన్ని పట్టుకున్నారు. ఇవే కాకుండా అదే ప్రాంతంలో అనుమానాస్పదంగా కనిపిస్తున్న టాటా ఏస్ వాహనాన్ని ఏపీ25 డబ్ల్యూ1481తనిఖీ చేయగా అందులో అక్రమంగా తరలిస్తున్న 150 కిలోల రేషన్ బియ్యం బయటపడింది. స్వాధీనం చేసుకున్న సుమారు రూ.1.05 లక్షల విలువైన బియ్యాన్ని, వాహనాన్ని తదుపరి చర్యల నిమిత్తం బోధన్ పట్టణ పోలీసులకు అప్పగించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రేషన్ బియ్యాన్ని నిల్వ చేసినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.



## నిరుపేదల సొంతింటి కల నెరవేరాలి

- ఖాజాపూర్‌లో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన ఎంపీడీఓ శ్రీనివాస్

**బోధన్, నిజామాబాద్ జిల్లా 08 ఏప్రిల్ (డీడీ9 వార్త):**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు సకాలంలో పూర్తి చేసి, నిరుపేదలు ఆత్మగౌరవంతో జీవించేలా చూడాలని ఎంపీడీఓ శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాలూర మండలంలోని ఖాజాపూర్ గ్రామంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులతో కలిసి సందర్శించారు. పేదల సొంతింటి కల సాకారం కావడంలో క్షేత్రస్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కాకుండా పక్కాగా రికార్డులు నిర్వహించాలని కార్యదర్శిని ఆదేశించారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారంపై ఆరా తీశారు. గర్భిణులు, బాలింతలు మరియు చిన్నారుల ఆరోగ్యం పట్ల అంగన్‌వాడీ కార్యకర్తలు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.

**ఉపాధి పనుల పురోగతి పెరగాలి..**

ఉపాధి హామీ పథకంపై ఫీల్డ్ అసిస్టెంట్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎంపీడీఓ మాట్లాడుతూ.. ఉపాధి కూలీల సంఖ్యను పెంచడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. కూలీలకు కనీస సౌకర్యాలు కల్పిస్తూ, పనుల పురోగతిని మెరుగుపరచాలని ఏపీఓ, టీఏలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ మనోహర్, టీఏ ప్రీతి, కాజాపూర్ సర్పంచ్ చింతం నాగయ్య, పంచాయతీ కార్యదర్శి శైలజ, అంగన్‌వాడీ టీచర్ సుమనాబాయి తదితరులు పాల్గొన్నారు.






## బషీరాబాద్‌లో వైభవంగా గంగమ్మ జాతర

**నిజామాబాద్ జిల్లా 08 ఏప్రిల్ (డీడీ9 వార్త):**

కమ్మర్‌పల్లి మండలం బషీరాబాద్ గ్రామంలోని కాడి చెరువు వద్ద వెలసిన గంగమ్మ జాతర ఉత్సవాలను గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. గత 18 ఏళ్లుగా కొనసాగుతున్న ఈ ఆనవాయితీని పురస్కరించుకుని బుధవారం గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఈ సందర్భంగా కృష్ణ పంతులు మాట్లాడుతూ లోకకల్యాణార్థం, గ్రామస్తులంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా వల గొడుగు ఊరేగింపు, అమ్మవారికి కుంకుమార్చన, చండీయాగం, అభిషేకాలు నిర్వహించడంతో పాటు శివ గంగమ్మల కల్యాణ మహోత్సవాన్ని కనులపండువగా జరిపించారు. అనంతరం గంగపుత్ర సంఘం అధ్యక్షులు సుంకేట నారాయణ మాట్లాడుతూ.. ఏటా ఈ జాతరకు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటారని పేర్కొన్నారు. ఈ ఏడాది జాతరలో పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూ, ప్లాస్టిక్ రహితంగా ఉత్సవాలను నిర్వహించడం విశేషం. భక్తుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులకు బదులుగా స్టీలు సామాగ్రిని వినియోగించినట్లు ఆయన వెల్లడించారు. ఈ వేడుకల్లో గంగపుత్ర సంఘం కార్యదర్శి మోతె రవి, ఉపాధ్యక్షుడు తోపారం మోహన్, సుంకేట గంగారం, ముత్తన్న, మహిపాల్‌తో పాటు సర్పంచ్ బైకాన్ జమున మహేష్, ఉపసర్పంచ్ చిలువేరి భూమేశ్వర్, కత్తర్ గంగాధర్, తోపారం శివానంద, సత్యానంద్, గంగ మాత సాములు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పేకాట స్థావరంపై సీసీఎస్ దాడులు

**బోధన్, నిజామాబాద్ జిల్లా 08 ఏప్రిల్ (డీడీ9 వార్త):**

జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు నిజామాబాద్ సీసీఎస్ పోలీసులు బుధవారం మెరుపు దాడులు నిర్వహించారు. ఎడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏఆర్‌పీ క్యాంప్ ప్రాంతంలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న పేకాట స్థావరంపై సీసీఎస్ ఇన్‌చార్జ్ ఏసీపీ మస్తాన్ అలీ నేతృత్వంలోని బృందం దాడులు చేసింది. ఈ దాడిలో ఇద్దరు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకోగా, మరో నలుగురు పరారయ్యారు. నిందితుల నుంచి రూ.30 వేల నగదుతో పాటు రెండు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వ్యక్తులను, స్వాధీనం చేసుకున్న సొత్తును తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం ఎడపల్లి పోలీసులకు అప్పగించారు. జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.





## 'పెద్ది' నుంచి మృణాల్ ఔట్.. మిస్ ఇండియా బ్యూటీకి బంపర్ ఆఫర్!

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, డైరెక్టర్ బుచ్చిబాబు సనా, కాంబోలో తెరకెక్కుతున్న 'పెద్ది' సినిమాపై అంచనాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ మాస్ అండ్ ఎమోషనల్ డ్రామా గురించి తాజాగా ఫిలిం నగర్ సర్కిల్స్‌లో ఒక ఇంట్రెస్టింగ్ న్యూస్ వైరల్ అవుతోంది. అదే ఈ సినిమాలో ఉండబోయే స్పెషల్ ఐటెం సాంగ్ గురించి పలు పోస్టులు హల్ చల్ చేస్తున్నాయి. గత కొద్ది రోజులుగా ఈ పాటలో 'సీతారామం' బ్యూటీ మృణాల్ ఠాకూర్ మెరుస్తుందని వార్తలు వచ్చాయి. దీంతో రామ్ చరణ్ సరసన స్టెప్పులు వేసేది మృణాల్ అని అంతా భావించారు. కానీ, చివరి నిమిషంలో ఈ భామ తప్పకున్నట్లు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం.. మృణాల్ ఈ ప్రాజెక్ట్ నుండి తప్పకోగా.. ఆమె ప్లేస్‌లోకి టాలీవుడ్ యంగ్ అండ్ హాట్ సెన్సేషన్ మానస శర్మ ఎంట్రీ ఇచ్చినట్లు సోషల్ మీడియాలో పోస్టులు చక్కర్లు కొడుతున్నాయి.ఈ అమ్మడుని మేకర్స్ సంప్రదించగా.. మానస కూడా గ్రీన్ సిగ్న ఇచ్చినట్లు సమాచారం. ఇక 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమాతో యూత్‌కు దగ్గరైన ఈ మిస్ ఇండియా బ్యూటీకి, రెండో చిత్రానికే గ్లోబల్ స్టార్‌తో స్క్రీన్ షేర్ చేసుకునే గోల్డెన్ ఛాన్స్ దక్కింది. ఈ సాంగ్ కోసం బుచ్చిబాబు అదిరిపోయే స్టెప్పులు ప్లాన్ చేశారని, మానస తన గ్లామర్‌తో ఈ పాటకు సరికొత్త ఊపు తీసుకురాబోతుందని సమాచారం.

నెటిజన్లు సైతం మానసకు ఇది మామూలు ఆఫర్ కాదు.. బంపర్ ఆఫర్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఇందులో నిజమెంత అనేది తెలియనప్పటికీ ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్టులు మాత్రం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. మరోవైపు, ఈ సినిమా విడుదల తేదీపై కూడా ఒక అప్‌డేట్ వినిపిస్తోంది. ముందుగా ఏప్రిల్ 30న రిలీజ్ చేస్తామని ప్రకటించినప్పటికీ, క్వాలిటీ విషయంలో ఎక్కడా తగ్గకూడదని భావిస్తున్న చిత్ర యూనిట్.. పోస్ట్ ప్రొడక్షన్ పనుల కోసం మరికొంత సమయం తీసుకోనుందట. దీనివల్ల సినిమా జూన్ చివరి వారంలో థియేటర్లలోకి వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఇందులో శివరాజ్ కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ వంటి స్టార్ యాక్టర్స్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఇక రామ్ చరణ్ మాస్ మేకోవర్, మానస శర్మ స్పెషల్ సాంగ్ ఈ సినిమాకు హైలైట్‌గా నిలవనున్నట్లు టాక్.

## 'డెకాయిట్' విడుదల కాకముందే మరో క్రేజీ ప్రాజెక్ట్ లైన్‌లో పెట్టిన అడివి శేష్..

టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో అడివి శేష్ ప్రస్తుతం వరుస క్రేజీ ప్రాజెక్టులతో ఫుల్ స్వింగ్‌లో ఉన్నారు. ఆయన నటించిన మోస్ట్ అవేటెడ్ యాక్షన్ డ్రామా 'డెకాయిట్' ఎట్టకేలకు విడుదలకు సిద్ధమైంది. పలు వాయిదాల తర్వాత ఈ చిత్రం ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అయితే, ఈ సినిమా థియేటర్లలోకి రాకముందే అడివి శేష్ తన తదుపరి చిత్రం గురించి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. తాజా సమాచారం ప్రకారం.. శేష్ ఒక యంగ్ డైరెక్టర్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇటీవల 'లిటిల్ హార్ట్స్' చిత్రంతో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు సాయి మార్తాండ్, అడివి శేష్‌ను కలిసి ఒక ఇంట్రెస్టింగ్ లైన్ వినిపించినట్లు సమాచారం. స్క్రిప్ట్ విన్న శేష్, సాయి మార్తాండ్ చెప్పిన పాయింట్‌కు ఫిదా అయిపోయి వెంటనే నటించేందుకు ఒప్పుకున్నారట.

అడివి శేష్ సాధారణంగా తన సినిమాల విషయంలో చాలా జాగ్రత్తగా ఉంటారు, స్క్రిప్ట్ పక్కాగా ఉంటేనే ఓకే చెప్తారు. అలాంటిది సాయి మార్తాండ్‌కు అవకాశం ఇచ్చారంటే ఆ కథలో ఏదో స్పెషల్ ఉండే ఉంటుందని నెటిజన్లు చర్చించుకుంటున్నాయి. అడివి శేష్ అంటేనే సస్పెన్స్, థ్రిల్లర్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్. కానీ, సాయి మార్తాండ్ తెరకెక్కించబోయే ఈ చిత్రం ఒక ప్యూర్ లవ్ స్టోరీ అని తెలుస్తోంది. సాయి మార్తాండ్ తన మొదటి మూవీ 'లిటిల్ హార్ట్స్' ను కూడా ప్రేమకథగానే తెరకెక్కించి బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారు. ఇక ఇప్పుడు రెండో ప్రాజెక్ట్ అడివి శేష్‌తో మరో వైవిధ్యమైన ప్రేమకథను ప్లాన్ చేస్తున్నారట. శేష్ గతంలో క్షణం, గూఢచారి, మేజర్ వంటి సినిమాలతో మెప్పించారు, ఇప్పుడు మళ్ళీ రొమాంటిక్ జోనర్‌లోకి వెళ్తుండటం ఫ్యాన్స్‌లో ఆసక్తిని కలిగిస్తోంది. త్వరలోనే ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.



## రణ్‌వీర్ నా లక్కీ ఛార్మ్..

లీవుడ్ హీరో రణ్‌వీర్ సింగ్ తన లక్కీ ఛార్మ్ అని మృణాల్ ఠాకూర్ అన్నారు. ఆయన వల్లే తాను ఈ స్థాయిలో ఉన్నట్లు తెలిపారు. తన కెరీర్ ప్రారంభ రోజులను తాజాగా ఓ ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు. ఆమె నటించిన 'డెకాయిట్' విడుదల నేపథ్యంలో ప్రచారంలో పాల్గొంటూ ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నారు. తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో రణ్‌వీర్ గురించి ఆమె మాట్లాడారు. ''ఈ రోజు నేను ఈ స్థాయిలో ఉండడానికి కారణం రణ్‌వీర్ సింగ్. ఆయన నా లక్కీ ఛార్మ్. ఒక్క మాటలో చెప్పాలంటే నేను ఈ పరిశ్రమలో కొనసాగడానికి కూడా ఆయనే కారణం. మోడల్‌గా ఉన్న రోజుల్లో ఆయనతో కలిసి యాడ్‌లో నటించా. ఆ యాడ్ టీవీలో రావడం మొదలైన తర్వాతే సినీ దర్శకులు నన్ను మనించి అవకాశాలు ఇచ్చారు. అందుకే నా కెరీర్ క్రెడిట్ ఆయనకే ఇస్తాను. రణ్‌వీర్ చాలా మంచి వ్యక్తి. ఎన్నోసార్లు సాయం చేశారు'' అని మృణాల్ చెప్పారు.ఇటీవల వచ్చిన 'ధురంధర్ 2'పై ఆమె ప్రశంసలు కురిపించారు. ''నేను ఆ సినిమా చూస్తున్నప్పుడు రణ్‌వీర్ సింగ్‌ను చూడలేదు. హమ్జా అనే పాత్రను మాత్రమే చూశాను. ఎందుకంటే ఆయన తన క్యారెక్టర్‌లో అంతగా ఒదిగిపోయారు. పాత్ర కోసం చాలా కష్టపడతారు. ఆయన విషయంలో నేనెంతో గర్వపడుతున్నాను. ఆయన చేసే ప్రతి సినిమా బ్లాక్‌బస్టర్ కావాలని కోరుకుంటున్నాను. రణ్‌వీర్ ఏదైనా చేయగలరు'' అని అన్నారు.



## ప్రాణాలు పణంగా పెట్టి చేసినా కష్టాన్ని గుర్తించలేదు..

టాలీవుడ్ చార్మింగ్ స్టార్ శర్వానంద్, తన కెరీర్‌లో ఎదురైన అత్యంత కష్టమైన , ఎమోషనల్ క్షణాల గురించి ఇటీవల ఒక ఇంటర్వ్యూలో మనసు విప్పి మాట్లాడారు. ఆయన నటించిన 'బైకర్' సినిమా ఘన విజయం సాధించిన నేపథ్యంలో, తన గత చేదు జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆవేదన వ్యక్తం చేశారు. శర్వానంద్ మాట్లాడుతూ.. 'జాను' మూవీ షూటింగ్ సమయంలో తనకు జరిగిన ఘోర ప్రమాదం గురించి తెలిపారు. "ఆ సినిమా కోసం థాయ్‌లాండ్‌లో స్కైడైవింగ్ నేర్చుకుంటున్న సమయంలో భారీ ప్రమాదం జరిగింది. నా భుజం ఎముక పూర్తిగా విరిగిపోయింది. అది ఎంత క్లిష్టమైన సర్జరీ అంటే, కోలుకోవడానికి చాలా సమయం పట్టింది. కానీ ఆ సమయంలో ఆ ప్రమాదం గురించి పరిశ్రమలో గానీ, బయట గానీ ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు" అని శర్వానంద్ ఎమోషనల్ అయ్యారు.

ఒక నటుడిగా సినిమా కోసం ప్రాణాలకు తెగించి సాహసాలు చేసినప్పుడు, కనీసం సానుభూతి లేదా గుర్తింపు లభించకపోవడం తనను తీవ్రంగా కలిచివేసిందని ఆయన అన్నారు. "ప్రాణాలకు తెగించి చేసిన సాహసానికి విలువ లేనప్పుడు, నేను ఇండస్ట్రీలో అంత తక్కువ వాడినా? అని నాకు అనిపించింది. నా కష్టానికి గుర్తింపు లేదా అని చాలా బాధపడ్డాను" అంటూ తన మనసులోని ఆవేదనను బయట పెట్టారు. సాధారణంగా పెద్ద హీరోలకు చిన్న దెబ్బ తగిలినా సోషల్ మీడియాలో పెద్ద రచ్చ జరుగుతుంది. కానీ తాను అంత పెద్ద సర్జరీ చేయించుకున్నా ఎవరూ స్పందించకపోవడం తనను మానసికంగా కుంగదీసిందని శర్వానంద్ తెలిపారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీంతో ఈ విషయంపై తెలుసుకున్న అభిమానులు శర్వానంద్‌పై ప్రశంసలు కురిపిస్తున్నారు. కష్టానికి తగ్గ ఫలితం ఇకపై దక్కుతుంది అన్న అధైర్య పడకని అంటున్నారు.



## పుకార్లను కొట్టిపారేసిన మేకర్స్.. 'డ్రాగన్' షూటింగ్‌పై అఫీషియల్ ప్రకటన

యంగ్ టైగర్ ఎన్టీఆర్ మరియు సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో వస్తున్న హైవోల్టేజ్ యాక్షన్ డ్రామా 'డ్రాగన్'. ఈ సినిమా గురించి రెండు రోజులుగా సోషల్ మీడియాలో రకరకాల వార్తలు షికారు చేస్తున్నాయి. ముఖ్యంగా ఎన్టీఆర్ లుక్ విషయంలో మార్పులు చేస్తున్నారని అందుకే షూటింగ్ షెడ్యూల్స్ క్యాన్సిల్ అయ్యాయని వస్తున్న వార్తలు అభిమానులను ఆందోళనకు గురిచేశాయి. అయితే ఈ పుకార్లకు చెక్ పెడుతూ చిత్ర యూనిట్ అధికారికంగా స్పందించింది.



ఎన్టీఆర్‌నీల్ సినిమా షెడ్యూల్స్ రద్దయ్యాయనే వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదని మేకర్స్ స్పష్టం చేస్తూ "సినిమా అనుకున్న ప్లాన్ ప్రకారమే సాగుతోంది. కేవలం ఒక షెడ్యూల్ పూర్తి చేసుకుని మరో షెడ్యూల్ ప్రారంభించడానికి మధ్య ఉండే రొటీన్ ప్రిపరేషన్ గ్యాప్ మాత్రమే ఇది. ఎన్టీఆర్ లుక్ గురించి గానీ షూటింగ్ వాయిదా గురించి గానీ వస్తున్న వార్తలు కేవలం పుకార్లు మాత్రమే". అన్ అఫీషియల్ సమాచారాన్ని సోషల్ మీడియాలో షేర్ చేయవద్దని అభిమానులు ఇలాంటి అనధికారిక వార్తలను నమ్మవద్దు. సినిమాకు సంబంధించిన ప్రతి చిన్న అప్‌డేట్‌ను అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్స్ ద్వారా మాత్రమే తెలియజేస్తామని అప్పటివరకు వేచి ఉండాలని' అని టీమ్ వెల్లడించింది. ప్రస్తుతం ఎన్టీఆర్ ఈ సినిమా కోసం ప్రత్యేకంగా కేరళ కత్తి యుద్ధం కలరిపట్టు వంటి యుద్ధ విద్యలలో శిక్షణ తీసుకుంటున్నట్లు సమాచారం. ఇటీవల కీలకమైన యాక్షన్ సీక్వెన్స్‌లను పూర్తి చేసుకున్న చిత్ర బృందం తదుపరి షెడ్యూల్ కోసం భారీ సెట్టింగ్స్‌ను సిద్ధం చేస్తోంది. నీల్ మార్క్ ఎలివేషన్స్ మరియు తారక్ మాస్ ఇమేజ్‌కు తగ్గట్టుగా ఈ సినిమా హాలీవుడ్ స్థాయిలో ఉండబోతోందని ఇండస్ట్రీ టాక్.

## 'ధురంధర్' దర్శకుడికి బాంబే హైకోర్టులో ఊరట

తన కథను కాపీకొట్టి ఆదిత్యధర్ 'ధురంధర్ 2'ని తెరకెక్కించారంటూ డైరెక్టర్ సంతోశ్‌కుమార్ చేసిన ఆరోపణలపై బాంబే హైకోర్టును ఆశ్రయించిన 'ధురంధర్' దర్శకుడు ఆదిత్యధర్‌కు స్వల్ప ఊరట లభించింది. తదుపరి విచారణ వరకూ ఆదిత్య గురించి ఏం మాట్లాడకూడదంటూ సంతోశ్‌కు న్యాయస్థానం సూచించింది. ఇలాంటి పునరావృతం కాకూదంటూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణ ఈనెల 16న జరగనుంది.

తన కథను కాపీకొట్టి ఆదిత్యధర్ 'ధురంధర్ 2'ని తెరకెక్కించారంటూ సంతోశ్ కుమార్ ఆరోపించారు. 'స్క్రీన్ రైటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా'లో తన స్క్రిప్టు రిజిస్టర్ అయి ఉందని, ఆదిత్యపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. తనపై సంతోశ్ నిరాధార ఆరోపణలు చేస్తున్నారని, తన పరువుకు భంగం వాటిల్లేలా మాట్లాడుతున్నారంటూ ఆదిత్య ఇటీవల బాంబే హైకోర్టును ఆశ్రయించారు. తాజాగా ఉపశమనం లభించినట్లైంది. రణ్‌వీర్ సింగ్ హీరోగా ఆదిత్య తెరకెక్కించిన 'ధురంధర్'కు సీక్వెల్‌గా వచ్చిన 'ధురంధర్ 2' వసూళ్ల విషయంలో రికార్డులు సృష్టించిన సంగతి తెలిసిందే. మార్చి 19న విడుదలైన ఈ సినిమా ఇప్పటి వరకూ రూ.1,641+ కోట్ల



కలెక్షన్లు రాబట్టింది.

## ప్రాణం పెట్టి పనిచేశాను..

దర్శకధీరుడు రాజమౌళి సినిమా అంటేనే నటీనటులకు ఒక అగ్నిపరీక్షలాంటిది. ప్రాణం పెట్టి పనిచేస్తే తప్ప జక్కన్నను మెప్పించడం సాధ్యం కాదు. మలయాళ సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కూడా ఇప్పుడు అదే బాటలో నడుస్తున్నారు. రాజమౌళి మహేష్ బాబు కాంబోలో రాబోతున్న గ్లోబల్ అడ్వెంచర్ 'వారణాసి' కోసం పృథ్వీరాజ్ తన రక్తాన్ని, చెమటను ధారపోశారు. తాజాగా ఈ సినిమాలోని తన షెడ్యూల్ పూర్తి చేసుకున్న పృథ్వీరాజ్, ఇన్నేళ్ల కఠినమైన డైట్‌కు బ్రేక్ ఇస్తూ అదిరిపోయే విందుతో వార్తల్లో నిలిచారు. ఈ క్రేజీ ప్రాజెక్టులో పృథ్వీరాజ్ రానా కుంభ అనే పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. అయితే ఈ పాత్ర కోసం డైట్ ఫాలో అవుతున్న ఆయన, షూటింగ్ పూర్తయ్యాక తన ఆకలిని తీర్చుకున్నారు. "ఈ షెడ్యూల్ కోసం నేను ప్రాణం పెట్టి పనిచేశాను.

నా కష్టానికి ప్రతిఫలంగా ఈ 'చీట్ మీల్' దక్కింది. థియేటర్స్‌లో కలుసుకుందాం" అంటూ ఒక అదిరిపోయే ఫోటోను షేర్ చేశారు. ఇందులో పచ్చిమిర్చి, వేయించిన జీడిపప్పుతో కూడిన ఘాటైన రొయ్యల వేపుడు, రైస్ ఉన్నాయి. ఈ స్పెషల్ మీల్ పంపిన నారాయణ గారికి పృథ్వీరాజ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాగా.. మహేష్ బాబు రుద్రగా, ప్రియాంక చోప్రా మందాకినిగా నటిస్తున్న ఈ పాన్‌వరల్డ్ వండర్‌కు ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ చిత్రం ఏప్రిల్ 7, 2027న ఈ సినిమా థియేటర్లలోకి రాబోతోంది. శ్రీ దుర్గా ఆర్ట్స్ నిర్మిస్తున్న ఈ



భారీ చిత్రం ఇండియన్ సినిమా రికార్డులను తిరగరాయడం ఖాయమని మహేష్ అభిమానులు అంచనా వేస్తున్నారు.